మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 13.04.2026 | సంపుటి : 01 | సంచిక : 97 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 13.04.2026 | Volume : 01 | Issue : 97 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006


## సిరిసిల్ల విద్యుత్ సంస్థలో

# అవకతవకలు..?



- ప్రమోషన్లు, నియామకాలపై పెద్ద ఎత్తున ఆరోపణలు.
- 60:40 రూల్స్ అమలుపై సందేహాలు.
- కార్మికులపై ఒత్తిళ్లు, నిరుద్యోగులకు అన్యాయం అంటూ ఆగ్రహం.

**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ సంస్థ పనితీరుపై పలు కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఒక అధికారి వ్యవహారశైలి చుట్టూ తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్ కలెక్టర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి ఏఈఓ స్థాయికి చేరుకున్న ఆయన, కిందిస్థాయి ఉద్యోగులపై ఒత్తిళ్లు తీసుకువస్తూ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు అందిస్తున్నారని సమాచారం. ఈ నివేదికల ఆధారంగా పలువురు కార్మికులు, ఉద్యోగులు సస్పెన్షన్‌కు గురవుతూ మానసిక ఒత్తిడికి లోనయ్యారని బాధితులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిని ప్రమోషన్ల విషయంలో భయభ్రాంతులకు గురిచేస్తూ, ప్రశ్నించిన వారిపై ఎంక్వైరీ పేరుతో కక్ష సాధింపు చర్యలు తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ సంస్థలో అమలవాల్సిన 60 శాతం ప్రమోషన్లు, 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ అనే నియామక విధానం సక్రమంగా అమలు కావడం లేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ నిబంధనలకు అడ్డంకులు సృష్టిస్తూ, జిల్లా నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను కొందరు అక్రమంగా మళ్లిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డిస్కమ్స్‌లో జూనియర్ అసిస్టెంట్, జూనియర్ లైన్ మెన్, సబ్ ఇంజనీర్, పోస్టుల భర్తీ జరుగుతున్నప్పటికీ, అవ్వి సెస్ లో జరగడం లేదు. సెస్ లో ఉద్యోగాలు నిజముగానే అర్హులకు దక్కుతున్నాయా..? అన్న సందేహం వ్యక్తమవుతోంది. "ఉద్యోగాలు ఎవరికీ ఎలా ఇస్తున్నారు..?" అని జిల్లా నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పని చేసే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది కష్టపడుతుంటే, కార్యాలయాల్లో కూర్చున్న అధికారులు పెత్తనం చేయడం సరైంది కాదని కార్మికులు అంటున్నారు. సంస్థకు వెన్నెముకగా భావించే అసిస్టెంట్ లైన్‌మెన్‌ల పట్ల చులకన చూపడం శోచనీయమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక అకౌంట్స్ విభాగంలో కూడా లోపాలు ఉన్నాయని తెలుస్తోంది. కొత్త టెక్నాలజీల అమలులో జరిగిన తప్పిదాల వల్ల సంస్థకు భారీ నష్టం వాటిల్లినట్టు సమాచారం. ఇతర విద్యుత్ సంస్థల మాదిరిగా సరైన విధానాలు అనుసరించకపోవడం వల్ల ఆర్థిక భారం పెరిగిందని అధికారులు అంతర్గతంగా ఆరా తీస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, వినియోగదారులు కోరుతున్నారు.

## మహిళల రిజర్వేషన్ అమలుకు

# కేంద్రం తొందరపాటు



**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు చేయడానికి మోదీ సర్కార్ యత్నిస్తోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు కేంద్రం తొందరపెడుతోందన్న భావనను బలపరు స్తోందని విమర్శించారు. ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఖర్గే లేఖ రాశారు. చట్టాన్ని ఎందుకు ఇప్పటివరకు అమలు చేయలేదు : ఖర్గే"ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించిన మీ ( మోదీ) లేఖ నాకు అందింది. నారీ శక్తి వందన్ అధినియం-2023ని పార్లమెంట్ 2023 సెప్టెంబర్‌లో ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కీలకమైన చట్టం తక్షణమే అమలులోకి రావాలని నేను అప్పుడే డిమాండ్ చేశాను. ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయడానికి విస్తృత ఏకాభిప్రాయం ఉందని మీరు (మోదీ) లేఖలో పేర్కొన్నారు. అయినప్పటికీ దాన్ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదు. " అని ఖర్గే పేర్కొన్నారు. కాగా, ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు ప్రధాని మోదీ ఇటీవలే లేఖ రాశారు.

## సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని

# తుక్డే-తుక్డే గ్యాంగ్ బెదిరిస్తోంది



**న్యూఢిల్లీ :** తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయి లో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఉత్తర బంగాల్ అభివృ ద్ధికి సరిపడా నిధు లు కేటాయి ంచకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అదే క్రమంలో మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల కనీస అవస ౕరాలను విస్మరించి, బుజ్జగింపు రాజకీ యాల్లో బిజీగా ఉందన్నారు. ఈశాన్య భారతాన్ని దేశాన్ని కలిపే వ్యూహాత్మకమైన సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' ముఠా బెదిరిస్తోందన్నారు. అలాంటి వారికి ఎవీజ తన బుజ్జగింపు రాజకీయాల కోసం వీధుల్లో నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇచ్చిందని ప్రధాని ఆరోపించారు. ఉత్తర బంగాల్ నగరమైన సిలిగుఢిలోని కవాఖాలి మైదానంలో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగించారు. ఈశాన్య ప్రాంతానికి ముఖద్వారంగా నిలిచే ఈ కారిడార్‌ను భారీ ఎత్తున అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు."దేశంలో ఒక 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ ఉంది. అది సిలిగుఢి కారిడార్‌ను దేశం నుంచి విడదీస్తామని బెదిరిస్తోంది. వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు. బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే ఎవీజ, అటువంటి వ్యక్తులకు వీధుల నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇస్తోంది. అదే ఎవీజ యొక్క నిజస్వరూపం. బీజేపీ దృష్టిలో సిలిగుఢి కారిడార్ అనేది దేశం, భద్రత, సమృద్ధికి సంబ ంధించిన ఒక కీలక మార్గం. ఈ ప్రాజెక్టు బం గాల్, సిక్కింలో రవాణా అనుసంధానాన్ని, వాణి జ్యాన్ని, పర్యాటకాన్ని భారీగా పెంపొందిస్తుంది.

## కవిత సంతోషపెట్టకపోయినా ఫర్వాలేదు

# కానీ ఏడిపించొద్దు



**మంచిర్యాల, ఏప్రిల్ 12 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విషయంలో చెప్పేదేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు వ్యాఖ్యానించారు. పిల్లలు తండ్రిని సంతో ష పెట్టకపోయినా ఫర్వాలేదు.. కానీ ఏడిపిం చవద్దని తెలిపారు. ఈ రాజకీయం ఉంటుంది, పోతుంది.. కానీ ఇతరులను బాధ పెట్టే తీరు మంచిది కాదని చెప్పుకొచ్చారు. రాజకీయ పార్టీ లు ఎవరైనా పెట్టుకోవచ్చని అన్నారు. ప్రజల ఆదరణ లేకుంటే వృథానే కదా అని చెప్పారు. ప్రజల కోణంలో పార్టీ పెడితే తప్పు లేదని వ్యాఖ్యానించారు. వ్యక్తిగత సమస్య లతో పార్టీ పెడితే ఎవరూ పట్టించుకోరని పేర్కొ న్నారు. తమకు పొత్తులు కలిసి రావని స్పష్టం చేశారు. పొత్తులతో పోటీ చేసినప్పుడల్లా ఓడిపో యామ ని ప్రస్తావించారు. 2014, 2018లో ఒంటరి గానే పోటీ చేసి గెలిచామని, అధికా రంలోకి వచ్చామని గుర్తుచేశారు. 2023లో కూడా ఒంటరిగానే గట్టి పోటీ ఇచ్చి ఓడిపోయామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డి పేదల ఇళ్లు

# కూలగొడుతున్నారు



**సిద్దిపేట జిల్లా, ఏప్రిల్ 12 :** సీఎం రేవంత్ రెడ్డి పేదల ఇళ్లు కూలగొడుతున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పేదల బతుకులు, ఇళ్లు కూల్చడానికి హైడ్రా తెచ్చారని ధ్వజమెత్తారు. (ఆదివారం) సిద్దిపేట పట్టణంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రా వు సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సంద ర్భంగా హరీశ్‌రావు మాట్లాడా రు. కాంగ్రెస్ పాలన ఏంటో రాష్ట్ర ప్రజలకు అర్థమైందని విమర్శించారు. రేవంత్ రెడ్డి కొత్త పథకాలు ఇవ్వలేదని, కేసీఆర్ హయాంలో ఉన్నవాటిని బంధు చేశారని ఆగ్రహించారు. గ్రామసభలు, వార్డు సభలో కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆరు గ్యారెంటీలు అమలు చేశామని కేరళ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారని విమర్శిం చారు. కేసీఆర్ రాకముందు 23 లక్షల పెన్షన్లు ఉండేవని.. కేసీఆర్ వచ్చాక 20లక్షలు పెంచి మొత్తం 43లక్షలకు పెన్షన్లు ఇచ్చారని ప్రస్తావిం చారు. రేవంత్ రెడ్డిది ఇంట్లో ఈగల మోత, బయట పల్లకి మోత అని ఎద్దేవా చేశారు.

## ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతిపై

# సీఎం రేవంత్ విచారం



**హైదరాబాద్, ఏప్రిల్ 12:** ప్రముఖ గాయని ఆశా భోంస్లే మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆదివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఆశా భోంస్లే మరణం దేశంలోని సాంస్కృతిక, కళారంగాలకు తీరని లోటు. భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. ఆశా కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజే స్తున్నా. ఆశా ఆత్మకు శాంతి చేకూరాలని భగవ ంతుడిని ప్రార్థిస్తున్నా' అని అన్నారు. లెజెండరీ గాయని ఆశా భోంస్లే మరణంపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** కె.కేశవరావు, ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శిలు ఇంటర్‌బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. తెలంగాణ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శిలు ఇంటర్‌బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 3,23,807 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజర య్యారు. ఈ మేరకు ఫలితాలను విడుదల చేసిన అనంతరం వివరాలను కేశవరావు వెల్లడించారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల కోసం ఈ లింక్‌పై క్లిక్ చేయండిఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల కోసం ఈ లింక్‌పై క్లిక్ చేయండి5:38, 12 2026 రాజన్న సిరిసిల్లా 58.69 శాతం ఉత్తీర్ణతఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మొదటి మూడు జిల్లాలు వరసగా మేడ్చల్ 82.73 శాతం, జయశంకర్ - భూపాలపల్లి 82.34 శాతం, కొమురంభీమ్ 82.16 శాతం ఉత్తీర్ణత సాధించాయి. చివరి మూడు జిల్లాలు ఆదిలాబాద్ 62.50 శాతం, వరంగల్ 60.80 శాతం, రాజన్న సిరిసిల్లా 58.69 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## ఇరాన్ వైఖరి వల్లే చర్చలు బెడిసికొట్టాయి

**అమెరికా :** పాకిస్థాన్ వేదికగా ఇరాన్‌తో జరిగిన శాంతి చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే విఫల మైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హ ర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపో కలను అడ్డుకునేలా తక్షణమే సముద్ర దిగ్బంధనాన్ని ప్రారంభించాలని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించారు. ఈ కీలక జలమార్గంపై వ్యూ హాత్మక నియంత్రణ సాధించడం ద్వారా, ఇరాన్ ఆర్థిక వనరులను, వారికున్న ప్రధాన బలాన్ని పూర్తిగా దెబ్బతీయాలని ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ జలాల్లో ఇరాన్‌కు సుంకం చెల్లించిన ప్రతి నౌకను వెంబడించి అడ్డుకోవాలని తమ నౌకాద ళానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై ప్రభుత్వం శరవేగంగా చర్యలు



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుల్లో భాగంగా ఉన్న బ్యారేజీల పునరుద్ధరణపై రేవంత్ సర్కార్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. తాజాగా.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరు ద్ధరణపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ మూడు బ్యారెజీల మరమ్మతుల పనులు వేగవంతం చేయాలని.. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ సంబంధిత అధికారులను ఆదేశి ంచారు. నేడు కాళేశ్వరం బ్యారేజీల పునరు ద్ధరణ పనులపై సెక్రటేరియట్‌లో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పునరుద్ధరణ పరీక్షపై ఆప్రీ ఇండియా ప్రతినిధులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆప్రీ ఇండియాతో పాటు ఐఐటీ ముంబయికి డిజైన్ల బాధ్యతలు అప్పగించారు. డిజైన్లను ఖరారు చేసి సెంటర్ వాటర్ కమిషన్‌కు పంపాలని నిర్ణయించారు. మరమ్మతు పనుల కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి సూచించిన విషయాన్ని గుర్తు చేశారు.

సోమవారం, ఏప్రిల్ 13, 2026
ప్రజావాణి తెలుగు డైలీ



## ఇంటర్‌లో ఫెయిల్ అవుతానన్న భయంతో సూసైడ్.. కానీ మెరిట్ మార్కులతో పాస్



ఖమ్మం: ఇంటర్ ఫలితాల వేళ తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలో ఈ విషాద ఘటన చోటు చేసు కుంది.వివరాల్లోకి వెళ్తే.. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని తెగ బాధపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం.అక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్-1లో 40, మ్యాథ్స్-2లో58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తలిదండ్రులు విలపిస్తున్నారు.ఇవాళ ఫలితాల వెల్లడి ఉండటంతో టెన్షన్ పడిపోయాడు. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే భయంతో మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కొద్దిసేపటి క్రితం విడుదలైన ఫలితాల్లో 347 మార్కులు సాధించి, ఇంటర్ ఫస్టియర్ పాసయ్యాడు. ఈ విషయం తెలిసి విలపిస్తున్నారు.

# మండే ఎండల్లో హైదరాబాద్ డార్జిలింగ్.. తక్కువ ధరకే సూపర్ ఆఫర్



హైదరాబాద్:పిల్లలకు సమ్మర్ హాలీడేస్ వచ్చేస్తున్నాయి. ఓవైపు ఎండలు మండిపోతున్నాయి. ఈ క్రమ ంలో ఫ్యామిలీ మొత్తం ఎక్కడికైనా చల్లని ప్రదేశాలకు టూర్ వెళ్లాలని అనుకుంటున్నారా..? అయితే తక్కువ ధరకే డార్జిలింగ్ టూర్ కు వెళ్లే అవకాశం ఉంది. ఇక్కడి చల్లని వాతావరణం, ఎత్తయిన కొండలు, దట్టమైన అటవీ ప్రాంతం పర్యటకుల్ని అబ్బురపరుస్తోంది. ఈ మండే వేసవిలో శీతల ప్రాంతాల్లో ఎంజాయ్ చేయాలని అనుకుంటున్నారా..? అయితే మీకో గుడ్ న్యూస్. ఇప్పుడు తక్కువ ధరకే ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ డార్జిలింగ్ టూర్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది.పశ్చిమ్ బెంగాల్ లోని డార్జిలింగ్ ప్రాంతం ఎత్తయిన మంచు కొండలు, పచ్చని లోయలు, అద్భుతమైన తేయాకు పంటలకు ప్రసిద్ధి చెందింది. అందుకే వేసవిలో ఈ ప్రాంతానికి వచ్చేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. అలాంటి వారికోసమే ఇండియన్? రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ టూరిస్ట్ తక్కువ ధరకే ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. మరి ఆ ప్యాకేజీ ఏంటి ఎన్ని రోజులు ఏఏ ప్రదేశాలు చూడొచ్చు? ధర ఎంత వంటి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..ఈ టూర్ లో భాగంగా తొలిరోజు ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి విమానం స్టార్ట్ అవుతుంది. బగ్ డోగ్రా ఎయిర్ పోర్ట్ చేరుకుంటారు. అక్కడి నుంచి డార్జిలింగ్ కు ప్రయాణం అవుతారు. రాత్రి డార్జిలింగ్ లో స్టే చేసిన తర్వాత రెండో రోజు తెల్లవారుజామున టైగర్ హిల్స్ కు వెళ్తారు. అక్కడ ఉన్న ఫేమస్ కాంచనజంగా పర్వత శిఖరాల నుంచి వెలువడే సూర్యుడిని చూస్తే మాటల్లో చెప్పలేని అనుభూతి కలుగుతుంది.ఆ తర్వాత హిమాలయన్ మౌంటెనిరింగ్ ఇన్ స్టిట్యూట్, జూపార్క్ ను సందర్శిస్తారు. టీ గార్డెన్ ను కూడా విజిట్ చేస్తారు. ఇక మూడో రోజు కాలిపాంగ్, మంగల్ ధామ్, దర్భిన్ ధారా హిల్స్ ను సందర్శిస్తారు. ఇక నాలుగోరోజు గ్యాంగ్ టక్ చేరుకుంటారు. ఐదోరోజు కూడా గ్యాంగ్ టక్ లోని అనేక టూరిస్టు సందర్శిస్తారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ వరం, ఇక కొత్త రూపు..




హైదరాబాద్: కేంద్రం తెలుగు రాష్ట్రాలకు గుడ్ న్యూస్ చెప్పింది. సుదీర్ఘ కాలంగా ప్రతిపాదనలకు పరిమితం అయిన ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ ప్రాజెక్టు ద్వారా రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణీ కుల అవసరాలను తీరను న్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పూర్తయితే శ్రీశైలం ప్రయాణ ముఖ చిత్రమే మారి పోను ంది. ఇరు రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థ మెరు గుపడుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అధికారిక ప్రకటన దిశగా తుది కసరత్తు జరుగుతోంది.శ్రీశైలం ఘాట్ రోడ్డులో సుమారు 41 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ (ఆకాశ మార్గం) ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీని ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులు.. పర్యాటకులకు రానున్న రోజుల్లో ప్రయాణం మరింత సులభతరం కావడమే కాకుండా, ప్రకృతి అందాలను సరికొత్త కోణ ంలో చూసే అవకాశం లభించనుంది. నల్లమల అడవుల గుండా సాగే ఈ ప్రయాణం లో వన్యప్రాణులకు ఎటువంటి ఆటంకం కలగకుండా, పర్యావరణాన్ని కాపాడుతూనే ఈ భారీ ప్రాజెక్టును చేపట్టాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రమాదాల ముప్పు కూడా తప్పుతుంది. అడవికి పైన పిల్లర్లపై నిర్మించే ఈ రహదారి వల్ల కింద ఉండే జంతువుల సంచారానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా డిజైన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే ప్రాథమిక సర్వేలు పూర్తయ్యాయి.శ్రీశైలం భక్తులకు వెసులుబాటుకేంద్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ నిర్మాణ బాధ్యతలను చేపడుతోంది. తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దులను అనుసం ధానిస్తూ సాగే ఈ రహదారి వల్ల ఇరు రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది. పర్యాటక రంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ కారిడార్‌పై వ్యూ పాయింట్లు, ఇతర వసతులను కూడా కల్పించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కేవలం రవాణా సౌకర్యమే కాకుండా, నల్లమల అటవీ ప్రాంత సౌందర్యాన్ని పర్యాటకులు ఆస్వాదించేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకంతో పాటు ఎకో-టూరిజంకు కూడా భారీగా ఊతం లభిస్తుంది. త్వరలోనే ఈ నిర్మాణానికి సంబంధించిన పనులు పట్టాలెక్కనుంది. ఇందుకోసం రూ.18,500 కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని అధికారులు అంచనాలు వేశారు. ఇది అందుబాటులోకి వస్తే శ్రీశైలం వెళ్లే భక్తులకు ప్రయోజనం చేకూరనుంది

## ఇంటర్ ఫలితాలు విడుదల.. రిజల్ట్ కోసం క్లిక్ చేయండి




హైదరాబాద్: ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా ఈ ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫలితాల్లో ఫస్టియర్‌లో 66.20 శాతం, సెకండియర్‌లో 70.58 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 82.73 శాతంతో టాప్‌గా నిలిచింది. 58.69 శాతంతో రాజన్న సిరిసిల్ల జిల్లా చివరలో ఉంది.ఇక బాలికలు 74.4 శాతం మంది ఉత్తీర్ణు లయ్యారు. బాలురు 57.69 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 9.5 లక్షల మంది హాజరవ్వగా.. ఫస్టియర్‌లో 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 3,58,490 మంది ఉత్తీర్ణత సాధించారు.తొలుత మధ్యాహ్నం 12:30 గంటలకు విడుదల చేస్తామని తెలిపిన అధికారులు, ఆ తర్వాత 11గ ంటలకే ముహూర్తాన్ని ఖరారు చేశారు. వాస్తవానికి ముఖ్యమంత్రి చేతులు మీదుగా రిలీజ్ చేయించాలని విద్యాశాఖ అధికారులు భావించినప్పటికీ సమయాభావం వల్ల వీలు కాలేదని తెలిసింది.ఇంటర్ ఫలితాలను వాట్సాప్‌లోనూ చెక్ చేసుకోవచ్చు. విద్యార్థులు 8096 9 58096 సెల్ నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపాలి.

## ఐపీఎల్ మ్యాచ్.. ఉప్పల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు..



హైదరాబాద్, ఏప్రిల్ 12: ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఇవాళ క్రికెట్ మ్యాచ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో స్టేడియం పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. స్టేడియం వద్ద ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ మ్యాచ్ జరిగే రోజుల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉన్నందున.. ఆయా రోజుల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నారు నగర పోలీసులు.

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఏప్రిల్ 5వ తేదీ నుంచి మే 22వ తేదీ వరకు మొత్తం 7 మ్యాచ్‌లు ఉప్పల్ స్టేడియంలో షెడ్యూల్ అయ్యాయి. ఇప్పటికే ఒక మ్యాచ్ పూర్తవగా.. ఏప్రిల్ 13వ తేదీన మరో మ్యాచ్ ఉంది. ఎస్ఆర్‌హెచ్ - రాజస్థాన్ రాయల్స్ మధ్య ఈ మ్యాచ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో 13వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ఉప్పల్ జంక్షన్ వైపు భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. వరంగల్ - హైదరాబాద్ మధ్య ప్రయాణించే భారీ వాహనాలు ఘట్‌కేసర్ వద్ద ా== ఎక్కాలని పోలీసులు సూచించారు.స్టేడియం పరిసరాల్లో 5 ప్రధాన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. సాధారణ ప్రజలకు స్టేడియం బయట 4 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయగా..స్టేడియం లోపల ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశారు. స్టేడియానికి వచ్చేవారు మెట్రో, ఆర్టీసీ బస్సులను వినియో గించు కోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఇదెక్కడి మాస్ రా మావా. బటన్ నొక్కితే బండి నంబర్ ప్లేట్ ఛేంజ్




హైదరాబాద్:అర్ధరాత్రి సమయం.. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్-1లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వద్ద పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నారు. అంతలో ఒక విలాసవంతమైన 'బీఎండబ్ల్యూ' కారు దర్జాగా దూసుకొచ్చింది. రొటీన్ తనిఖీల్లో భాగంగా పోలీసులు ఆ కారును ఆపారు. కానీ, ఆ కారు డోర్ తెరిచిన తర్వాత వెలుగు చూసిన విషయాలు చూసి ఖాకీలకే చెమటలు పట్టాయి కారు నడుపుతున్న వ్యక్తికి బ్రీత్ ఎనలైజర్ పరీక్ష చేయగా.. ఆల్కహాల్ స్థాయి ఏకంగా 137గా నమోదైంది. ఇక్కడి వరకు అంతా మామూలే అనుకున్న పోలీసులకు.. కారు నంబర్ ప్లేట్లను గమనించినప్పుడు అసలు షాక్ తగిలింది. ఆ వాహనానికి ముందు భాగంలో ఢిల్లీ రిజిస్ట్రేషన్ (ఙా 6జవీ 7097) ఉండగా, వెనుక మాత్రం తెలంగాణ నంబర్ మెరుస్తోంది. ఇదేం విచిత్రం అని పోలీసులు ఆరా తీయగా.. నిందితుడు గౌతమ్ పొంతన లేని సమాధానాలు చెబుతూ వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు.పోలీసులు కారును క్షుణ్ణంగా పరిశీలించగా.. స్టీరింగ్ పక్కనే ఒక రహస్య బటన్ కనిపించింది. ఆ బటన్ నొక్కగానే పోలీ కళ్లు బైర్లు కమ్మే సీన్ కనిపించింది. ఒక్క క్లిక్‌తో కారు ముందు, వెనుక ఉన్న నంబర్ ప్లేట్లు ఆటోమేటిక్‌గా ఫ్లిప్ అవుతూ మారి పోతున్నాయి! అంటే.. పోలీసుల కళ్లు గప్పి, చలానాల నుంచి తప్పించుకోవడానికి నిందితుడు కారులో ఒక ప్రత్యేకమైన 'ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ చేంజింగ్' టెక్నాలజీని అమర్చుకున్నాడు. నగర చరిత్ర లోనే ఇలాంటి టెక్నాలజీని పట్టుకోవడం ఇదే మొదటిసారి అని పోలీసులు వెల్లడి ంచారు. నిజానికి ఆ కారు అసలు నంబర్ ఙా 6జవీ 7097. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లం ఘించినప్పుడు కెమెరాలకు దొరక్కుండా ఉండేందుకు, ఆ ఫేక్ నంబర్ ప్లేట్ టెక్నాలజీని గౌతమ్ వాడుతున్నట్లు తేలింది. డ్రంకెన్ డ్రైవ్ కేసుతో పాటు, ఫోర్జరీ కేసు నమోదు చేశారు.

# వియత్నాం ఫ్రూట్ మన దగ్గర...



హైదరాబాద్:ఎర్రగా దోసకాయలా ఉంది. కొబ్బరి కాయలా రెండు ముక్కలు చేసి, దానిలోని ఎర్రని గుజ్జును స్పూన్‌తో తీసి జ్యూస్ చేశారు. జ్యూస్ రుచి కొంచెం వగరు, పులుపుగా ఉంది. అం తర్జాతీయ మార్కెట్‌లో ఈ 'వియత్నాం ఫ్రూట్'కు యమా డిమాండ్ ఉంది. అది మనదగ్గర కూడా పండుతోందంటే నమ్ముతారా కొవిడ్ అనంతరం ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతున్న ఈ కాలంలో 'సూపర్ ఫుడ్స్' అనే పదం కొత్తగా వినిపిస్తోంది. అంటే... శరీరానికి ఎక్కువ పోషకాలు అం దించే ఆహారాలన్నమాట. బ్లూబెర్రీ, అవకాడో, క్వినోవా వంటి పంటలు ఇప్పటికే ప్రపంచ మార్కెట్లను ఆక్రమించాయి. తాజాగా ఆ జాబితాలో చేరిన మరో పండు 'గ్యాక్ ఫ్రూట్'. దక్షిణ ఆసియా అడవుల్లో పుట్టిన ఈ పండు, ఇప్పుడు పోషకాహార శాస్త్రవేత్తలు, వైద్యులు, ఆరోగ్య పరిశ్రమల దృష్టిని ఆకర్షిస్తోంది. ఎర్రగా మెరుస్తూ కనిపించే ఈ పండులో పోషక విలువలు అసాధారణం. ఫ్రూట్' తీగజాతి మొక్క. వియత్నాం, థాయ్‌లాండ్, లావోస్, కం బోడియా వంటి దేశాలలో ఇది సహజంగా పెరుగు తుంది. బయటకు పనసపండులా మెత్తని ముళ్లతో ఉన్నట్టుగా కనిపించినప్పటికీ, గట్టి పొరతో ఉంటుంది. పండిన తర్వాత ఇది చిక్కని నారింజ, ఎరుపు రంగులో మెరి సిపోతుంది. దీని లోపల గింజల చుట్టూ ఉన్న గుజ్జులో అత్యధిక పోషకాలు ఉంటాయి. అందుకే పోషకాహార నిపుణులు దీనిని 'ప్రకృతి ఇచ్చిన పోషకాల ఖజానా'గా పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, ఇమా మ్‌గూడ గ్రామస్తుడు బుచ్చిరెడ్డి గత 30 ఏళ్లుగా ద్రాక్ష సాగు చేస్తున్నారు. ఆయన సన్నిహితుల్లో ఒకరు క్యాన్సర్‌తో బాధపడటం చూసి దానికి నివారణగా పనికొస్తుందని ఈ పండు గురించి యూట్యూబ్ వీడియోల్లో చూశారు. ఆ మొక్కల కోసం సెర్చ్ చేయగా తెలుసు కున్నారు.

## సింగూర్ నీటిని విడుదలపై మంత్రి ఉత్తమ్‌కు లేఖ రాసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



హైదరాబాద్ : సింగూర్ నీటి విడుదలపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు నీటిపారుదల ?మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. నీటి విడుదలపై అధికారుల మధ్య సమన్వయ లోపంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంజీరా డ్యామ్ అధికారులకు సరైన ఆదేశాలు ఇవ్వకపోవడం వల్లే సమస్యలు తలెత ్తుతు న్నాయని పేరొ ్కన్నారు.ఘన్‌పూర్ ఆనకట్ట పరి ధిలో వరి పొలాలు ఎండిపోతున్నాయని తెలి పారు. నీరు అందకపోతే సుమారు 60 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేపట్టారు. పెట్టుబడులు పెట్టిన రైతులను అప్పుల పాలు చేయొద్దు: సు నీత లక్ష్మారెడ్డి. పంటల చివరి తడి కోసం వెంటనే లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వాలని వినతి.

## హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో భారీ అగ్నిప్రమాదం..



హైదరాబాద్: రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న శివరాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సర్వారెడ్డి కాలనీ గ్రీన్ ప్రాంతంలో ఉన్న ఒక గోదాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు .స్థానికుల సమాచారం ప్రకారం, ఆ గోదాంలో డెకరేషన్ సామాగ్రి నిల్వ ఉంచారు. ప్లాస్టిక్ వస్తువులు, ఫ్లెక్సీలు, థర్మాకోల్ వంటి వస్తువులు ఎక్కువగా ఉండటంతో మంటలు క్షణాల్లోనే భారీగా వ్యాపించాయి. మంటలు తీవ్రరూపం దాల్చడంతో గోదాం పక్కనే ఉన్న నివాస గృహానికి కూడా వ్యాపించాయి. పొగ దట్టంగా వ్యాపించడంతో స్థానికులు భయపడి వెంటనే తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అధికారులు సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిలిండర్ కష్టాలకు చెక్.. ఇక నేరుగా ఇళ్లకే గ్యాస్ పైపులైన్లు..



హైదరాబాద్:పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఎల్పీజీ సరఫరాలో తలెత్తే ఇబ్బందులను అధిగమి ంచడానికి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పైపుల ద్వారా సహజ వాయువు పంపిణీని ప్రభుత్వం వేగవంతం చేసింది. గోదావరి బేసిన్ నుంచి పూడూరు ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను తీసుకుని ఇళ్లకు సరఫరా చేసేందుకు భాగ్యనగర్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు సిద్ధమవుతున్నాయి. పైప్‌లైన్ల నిర్మాణానికి 24 గంటల్లోనే వాట్సప్ ద్వారా అనుమతులు ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ప్రస్తుతం గ్యాస్ కొరత ఏర్పడింది. బుక్ చేసిన నెల రోజులకు కూడా సిలిండర్ దొరకని పరిస్థితి. గ్యాస్ కోసం ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇంధన భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం ఎల్పీజీ సరఫరాకు ఆటంకాలు కలగకుండా ఉండేందుకు.. పైపుల ద్వారా సహజ వాయువును నేరుగా ఇళ్లకు సరఫరా చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ శివారు జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్‌లో ఈ ప్రాజెక్టును వేగవంతం చేస్తో ంది.గోదావరి బేసిన్ నుంచి గ్యాస్ సరఫరాఈ భారీ ప్రాజెక్టుకు మూలం గోదావరి బేసిన్. కాకినాడ నుంచి ముంబై మీదుగా అహ్మ దాబాద్ వరకు సాగే ప్రధాన గ్యాస్ పైప్‌లైన్ మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామం మీదుగా వెళ్తోంది. ఇక్కడ ఉన్న ఎల్పీజీ నిల్వ ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను సేకరించి అక్కడి నుంచి భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీ లిమిటెడ్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు పంపిణీ చేయ నున్నాయి. దీనివల్ల సిలిండర్ల బుకింగ్, డెలివరీ కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదు. ప్రాజెక్టు వేగంగా పూర్తి కావడానికి రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్లు సి.నారాయణరెడ్డి, మనుచౌదరిలు ప్రత్యేక చొరవ తీసుకు ంటున్నారు. పైప్‌లైన్ల నిర్మాణానికి రోడ్లు తవ్వా ల్సి ఉంటుంది. దీని కోసం దరఖాస్తు చేసిన 24 గంటల్లోనే అనుమతులు ఇచ్చేలా ప్రత్యేక కమిటీని నియమించారు.అనుమతుల ప్రక్రి యను సులభతరం చేస్తూ ఒక ప్రత్యేక వాట్సప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఏజెన్సీలు తమ దరఖాస్తులను ఇందులోనే పంపవచ్చు. మొదటి విడతలో భాగంగా సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని తొమ్మిది మున్సిపాలిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పీఎన్జీ వల్ల ఖర్చు ఉంటుంది.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పేదల ముఖాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ ధ్యేయం
- ప్రభుత్వ విప్ విజయరామణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ :**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల ముఖాల్లో ఆనందం చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు.ఎలిగేడు మండలం బురహన్మియపేట గ్రామంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గుజ్జుల రవళి--విజేందర్ రెడ్డి, బొంగోని రమ--సంపత్, గుజ్జుల లావణ్య--ప్రశాంత్ రెడ్డి కుటుంబాలు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవంలో ఆయన పాల్గొని ఇండ్లను ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు, గ్రామస్తులు ఎమ్మెల్యే విజయరమణ రావును ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. అలాగే నర్సాపూర్ గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇండ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాటు పేదలు, మధ్యతరగతి ప్రజలను మభ్యపెట్టి ఇండ్లు ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్లకు ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయంఅందిస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు. మొదటి విడతలో మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి తదుపరి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి బీమా సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ పథకాన్ని జూన్ 2న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు రూ.500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి/షాది ముబారక్ వంటి పథకాలను వివరించారు. అదనంగా, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం--మధ్యాహ్న భోజన పథకాలు, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.రైతులు ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే వరి పంట తో పాటు బీరకాయ, దొండకాయ, కాకరకాయ, చిక్కుడుకాయ వంటి పంటలతో పంట మార్పిడి చేపడితే మంచి లాభాలు పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపు రజిత లక్ష్మి రెడ్డి, నర్సాపూర్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, ఇతర ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

# గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మార్కులు

- ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ
- కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు
- కరస్పండెంట్ అల్లేంకి శ్రీనివాస్







**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 12:**ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.ద్వితీయ సంవత్సరం (సెకండ్ ఇయర్ ) ఫలితాలు:ఎంపీసీ విభాగంలో జక్కం హరీష్ 990 మార్కులు సాధించగా, కే. అనుశ్రీ 987, బి. శ్రీహర్షిని 980, టి. వర్షిత్ 958, డి. అరుణ్ తేజ 872 మార్కులు సాధించారు.బైపీసీ విభాగంలో సనాం మెహవీన్ 987, రణ సిఫా 966, వంశిక 951 మార్కులు సాధించారు.సీఈసీ విభాగంలో వి. లక్ష్మీ ప్రియ 943 మార్కులు సాధించింది.ప్రథమ సంవత్సరం (ఫస్ట్ ఇయర్ ) ఫలితాలు:సీఈసీ విభాగంలో జి వర్షిత 500లో 451 మార్కులు, సాయి చరణ్ 444 మార్కులు సాధించారు.బైపీసీ విభాగంలో కె. శ్రీ వైష్ణవి 440లో 429 మార్కులు సాధించింది.ఎంపీసీ విభాగంలో సాదియా 410 మార్కులు సాధించింది.ఈ ఫలితాలతో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా రాష్ట్ర స్థాయి ప్రతిభను కనబర్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జక్కం హరీష్ (ఎంపీసీ ), సనాం మెహవీన్ (బైపీసీ ) తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తమ విజయానికి ఉపాధ్యాయుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులను గాయత్రి జూనియర్ కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

# దశాబ్దాల సీలింగ్ భూముల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

- రేకొండ రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా



**చిగురుమామిడి, ఏప్రిల్ 12 (మన ప్రజావాణి ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ రైతుల దశాబ్దాల కల అయిన సీలింగ్ భూముల క్రమబద్ధీకరణ సమస్య పరిష్కారానికి కీలక అడుగులు పడుతున్నాయి. ఆదివారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రేకొండ గ్రామ బాధిత రైతులు కలిసి తమ విన్నపాన్ని అందజేశారు.ప్రజా దర్బార్ హామీ దిశగా ముందడుగు గత నెల హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో రైతులు ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన అప్పుడే సానుకూలంగా స్పందించారు. వెంటనే చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని రైతులు గుర్తు చేశారు. దీనికి కొనసాగింపుగా ఆది వారం రోజున చిగురుమామిడి మండల రైతు వేదిక వద్ద రైతులతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించినట్లు వెల్లడించారు.120 ఎకరాల సమస్యపై ప్రత్యేక దృష్టి రేకొండ గ్రామ పరిధిలోని సుమారు 120 ఎకరాల సీలింగ్ భూముల సమస్యను ప్రభుత్వం పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. నిబంధనల ప్రకారం రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. మంత్రి స్పందనపై రేకొండ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ,గత ప్రభుత్వాల హయాంలో పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న నమ్మకం కలిగిందని రైతులు పేర్కొన్నారు. తమ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీఓ మహేశ్వర్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, చీల లక్ష్మారెడ్డి, గాదెపాక సునీల్, రేకొండ రైతులు పరుపాటి వెంకట్ రెడ్డి, గడ్డం కొమురయ్య, అరిగేలా రాజేందర్, బావు సుధాకర్, పొర్ల మల్లయ్య, గంగం ఆదిరెడ్డి, రాగుల సంపత్ రెడ్డి, చాడ సతీష్ రెడ్డి, అప్పల రాజయ్య, పిక్కాల శ్రీనివాస్, మామిడి చంద్రయ్య, మామిడి వెంకటయ్య, అందే సతీష్, వంగ అనిల్ కుమార్, చంచల సంజీవ్, చంచల మొండయ్య, చంచల లక్ష్మయ్య, మల్ల రాజవ్వ, కొంగుండ చేరాలు, కాశపాక వెంకటవ, పీరాళ్ళ రవీందర్ తదితరులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన చలివేంద్రం ప్రారంభం!.

- వేసవి చలివేంద్రాన్ని ప్రారంభించిన కల్మల్ చెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను





**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 12:**ఈరోజు ఉదయం కల్మలచెరువు గ్రామం లో కెనరా బ్యాంకు దగ్గర కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో..శ్రీ తరుణి కారు డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో.. ఏర్పాటు చేసిన నూతన వేసవి చలివేంద్రం ప్రారంభించడానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీను, ముఖ్యఅతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ను ప్రారంభించడం జరిగింది. ఆ తర్వాత కమిటీ సభ్యుల చేతుల మీదుగా మంచినీళ్లు అందజేసి దాహార్తిని తీర్చడం జరిగింది. చల్లటి వాటర్ తో పాటు లెమన్ జ్యూస్ పంపిణీ చేశారు: కమిటీ సభ్యుడు కొప్పునూరి మురళి సొంత ఖర్చులతో నిమ్మరసాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా.. గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.వేసవికాలంలో అనేక అవసరాలకు బయటికి వచ్చే ప్రజలు.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని, వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని, ఉపయోగకరమైనదనీ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అన్నారు. అదేవిధంగా ప్రజలు, ప్రయాణికులు బయటికి వచ్చినప్పుడు మరియు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా.. కమిటీ అధ్యక్షుడు బచ్చలకూరి నాగయ్య మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకొని చల్లని నీళ్లు తాగి దప్పిక తీర్చుకోవాలనీ కోరారు రోజురోజుకు ఎండ తీవ్రత బాగా పెరగడం వలన ప్రజలు వేసవి తాపానికి వేడిమికి గురి అవుతున్నారనీ, వేసవికాలంలో ప్రజలకు, దాహార్తిని తీర్చడం కొరకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో.. మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ ఫౌండర్ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగశేఖర్, కమిటీ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగయ్య, కమిటీ మహిళా ప్రెసిడెంట్ అనంత్ ప్రమీల, వార్డు నెంబర్ అమరవరపు నాగయ్య, కమిటీ వైస్ ప్రెసిడెంట్ లు బాలెన వెంకటకృష్ణ, పోతురాజు పెద చంద్రయ్య, కోశాధికారి కుక్కునూరు గోవర్ధన్, కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కొప్పునూరి మురళి, మీసాల వెంకటేశ్ AEO, రువ్వ నరసయ్య - లావణ్య, మీసాల ముత్తయ్య,మాజీ సర్పంచ్ జమ్ము మగత నాయక్, ఉమ్మడి కృష్ణారెడ్డి, మూలగుండ్ల వీరారెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, మీసాల సైదులు, పున్న రాములు, కామల్ల శ్రీకాంత్ అమరవరపు నాగేష్, లింగయ్య, అనిల్ మరియు గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన తన్వి



**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన బుర్ర శంకర్ కుమార్తె బుర్ర తన్వి ఈరోజు ప్రకటించిన ఇంటర్ సెకండియర్ ఫలితాలలో 1000కి 987 మార్కులు సాధించింది కరీంనగర్ లోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో చదువుకుని అత్యధిక మార్కులు సాధించినందుకు స్కూలు యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు తన్వి తల్లిదండ్రులు కూడా ఆనందం వ్యక్తం చేశారు గుంజపడుగు ప్రజలు తన్వికి అత్యధిక మార్కులు వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు ఇంకా భవిష్యత్తులో ముందుండాలని తెలిపారు

## మాజీ ఎమ్మెల్సీ దివంగత సామినేని హిమవంతరావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..





**ఖమ్మం టౌన్ ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 12:**
ఖమ్మం పీ.ఆర్.టీ.యు భవన్ లో మాజీ ఎమ్మెల్సీ పీ.ఆర్.టీ.యు వ్యవస్థాపకులు దివంగత సామినేని హిమవంతరావు విగ్రహాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ సామినేని హిమవంతరావు ఉపాధ్యాయుడు గా క్రమశిక్షణకు మారుపేరు తో నిబద్ధత నిజాయితీగా నిలిచారన్నారు.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బాటలు వేశారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డి సి సిఅధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాజీ డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి సామినేని రమేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్ళల్లో ఆనందం ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజావాణి శాయంపేట** :ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు శాయంపేట మండలంలోని మందారిపేట గ్రామములో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న ఓరుసు కోమల - కిష్టయ్య గృహ ప్రవేశం నిర్వహించుకోగా ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా హాజరై, ఇళ్లు ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో తీరుతుందన్నారు.అర్హులందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుగ్గిళ్ల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



**బెజ్జంకి,ఏప్రిల్12(ప్రజావాణి ):**సీద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో దూశెట్టి వాసవి -మహేందర్ రెడ్డి సహాయ సహకారంతోఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో గుగ్గిళ్ల సర్పంచ్ గుగ్గిళ్ళ మల్లయ్య,- ఉప సర్పంచ్ దుగ్యని లావణ్య, బాలవికాస సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని బాటసారులకు,ప్రయాణికుల దాహర్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన బాలవికాస సంస్థ ప్రతినిధులకు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ ప్రతినిధులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ మైలారం



**ప్రజావాణి శాయంపేట** :మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎల్కతుర్తి భాగ్యలక్ష్మి- కీ.శే బిక్షపతి గార్ల పుత్రిక ఐశ్వర్య వివాహం సందర్భంగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మరియు యూత్ సభ్యులు యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ సుకూన్ 2026 వేడుకలో అలరించిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం




**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 12:** యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో నిర్వహించిన సుకూన్ 2026 వేడుకలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పుల బృందంతో అలరించారు. ఇంత చక్కని అవకాశం కల్పించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,,ఏనుగు నర్సింహా రెడ్డి కీ అండె భాస్కర్ లకీ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులూ , వీరబాబు, నాగమణి, రాణి , అపర్ణ, గంగ, రమణ,ధనమ్మ, లావణ్య, అనురాధ, సుజాత,భువన,సంధ్య, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# గోమాతలకు గ్రాసం పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 12:** శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్నటువంటి గోమాతలకు ఒక ట్రాక్టర్ గడ్డిని అందజేశారు గడ్డి దాత కుక్కునూరి గౌతమ్ ధర్మపత్ని శిరీష మరియు జానకమ్మ వారి కుటుంబ సభ్యులు ఒక ట్రాక్టర్ గడ్డిని సొంత ఖర్చులతో అందజేశారు గడ్డి ట్రాక్టర్ కి వేసిన వారు ఆదినారాయణ లింగరాజు మట్టయ్య ఈ కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ పురోహితులు కొంపెల్లి కృష్ణయ్య గారు పుట్ట బక్కయ్య మేకపోతుల పురుషోత్తం మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

- నూతన దంపతులకు ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 12:** పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు వివాహ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. చీకురై గ్రామానికి చెందిన పెనుగొండ సత్తెమ్మ -- రాజమొగిలి దంపతుల కుమారుడి వివాహం ఎన్‌టీపీసీ దేవి గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. అలాగే రాఘవపూర్ గ్రామానికి చెందిన ఏనుగు మంజుల -- స్వర్గీయ సారయ్య గౌడ్ కూతురు వివాహం రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఇదే విధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన ముస్త్యాల శ్రీలత -- లింగమూర్తి (శ్రీ మల్లికార్జున ఇండస్ట్రీస్) దంపతుల కూతురు వివాహ వేడుకలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.

# ఐదు గ్రామపంచాయతీల కోసం సమరభేరి

- సోమవారం భద్రాచలంలో భారీ సభ.
- హాజరుకానున్న రేణుకా చౌదరి




**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 12):** ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని డిమాండ్ చేస్తూ, సోమవారం భద్రాచలంలో భారీ సమరభేరి సభ నిర్వహించనున్నారు. ఈ సభకు మాజీ కేంద్ర మంత్రివర్యులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీల అంశంపై స్థానిక ప్రజల్లో అసంతృప్తి కొనసాగుతోంది. వాటిని తిరిగి తెలంగాణలో చేర్చాలని ప్రజలు, వివిధ సంఘాలు ఎన్నో రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ సమస్యను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు జరిగే సమరభేరికి ఆమె హాజరవుతున్నారు. భారీ సంఖ్యలో ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ సభలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. భద్రాచలం ప్రాంతంలో ఈ సభకు రాజకీయ ప్రాధాన్యం నెలకొంది.

# బాలవికాస ఆధ్వర్యంలో క్రిష్ణకాలనీలో చలివేంద్రం ప్రారంభం

- చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన గుల్లి రామ దంపతులకు
- వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్
- బాలవికాస ప్రతినిధి పబ్బు సులోచన



**జమ్మికుంట ఏప్రిల్ 12( ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు క్రిష్ణకాలనీలో బాలవికాస ఆధ్వర్యంలో గుల్లి రామ దంపతులచే చలివేంద్రం ప్రారంభించడం జరిగింది,దీనికి 27వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది,కార్యక్రమం అనంతరం వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ,వార్డులోని ప్రజలకోసం ఎండ ఉష్ణోగ్రతలు దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా గొప్పకార్యక్రమంఅని తెలుపుతూ,దీనిని వార్డు ప్రజలు వినియోగించుకోవాలని కోరుతూ ఇట్టి చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన గుల్లి రామ దంపతులకు బాలవికాస ప్రతినిధి పబ్బు సులోచన కి వారి సంస్థకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు గుల్లి రామ దంపతులు,నీరుపటి పద్మ, మైసా చిలుకమ్మా, శీలం రాజు, జంగిలి రాజు,మైస మహేందర్,బాలవికాస సభ్యురాళ్లు తదితరులు పాల్గొనడం జరిగింది

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**బెజ్జంకి, ఏప్రిల్ 12(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బెజ్జంకి ఎక్స్ రోడ్ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాకల శ్రీకాంత్ యాదవ్ మాతృమూర్తి మేకల కనకవ్వ ఇటీవల మృతి చెందగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మానకొండూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,దాన బోయిన పోచయ్య,మ్యాకల యాదగిరి, మ్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఉద్యోగం.. అయిదు జీతాలు..

- అవుట్ సోర్సింగ్' భారీ ఎత్తున స్కామ్
- అక్రమ ఉద్యోగాల అడ్డాగా మారిన ప్రభుత్వ శాఖలు..!
- ప్రతి ఏటా రూ. 160 కోట్ల ప్రజాధనం గోల్మాల్..
- బినామీల వేటలో '360 డిగ్రీల విశ్లేషణ..!
- ఈ లిస్ట్ లో బయటపడ్డ మున్సిపల్, ఆరోగ్య, హోం శాఖ..
- సెక్రెటేరియేట్లో చోటుచేసుకున్న వింత పోకడ..
- అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు ఇవ్వని హోం శాఖ..
- ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాలని విజిలెన్స్ కి ఫిర్యాదుచేసిన బక్కా జడ్సన్..










**తెలంగాణ స్టేట్ బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 12):** తెలంగాణ ప్రభుత్వ శాఖల్లో అవుట్ సోర్సింగ్ సేవల ముసుగులో జరుగుతున్న వ్యవస్థీకృత దోపిడీ సామాన్యులను విస్తుపోయేలా చేస్తోంది. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. ఏకంగా 18,000 మంది బినామీ ఉద్యోగుల పేరుతో కొందరు అధికారులు, ఏజెన్సీలు కుమ్మక్కై ఏటా రూ.160 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తున్న ఉదంతం కలకలం రేపుతోంది.

నిఘా నీడలో 'నకిలీ' బాగోతం....

వేలిముద్ర పడగానే గుట్టు రట్టు :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రంగంలోకి దిగిన ఆర్థిక శాఖ, సాంకేతికతను ఆయుధంగా చేసుకుని ఈ కుంభకోణాన్ని వెలికితీసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల గుర్తింపు వివరాలను ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా '360 డిగ్రీల" కోణంలో పరిశీలించగా, రోమాలు నిక్కబొడుచుకుని వాస్తవాలు వెలుగుచూశాయి.

ఒక్కడే ఐదుగురు: ఒకే గుర్తింపు నంబర్ తో ఐదారు చోట్ల జీతాలు డ్రా చేస్తున్న 'మాయగాళ్లను' సాఫ్ట్వేర్ పట్టేసింది.

బినామీల రాజ్యం : రాజకీయ నాయకుల అనుచరులు, గృహిణులు, అసలు కార్యాలయానికే రాని వ్యక్తుల పేర్లపై ఏళ్లుగా జీతాలు జమవుతున్నాయి. పక్కదారి పట్టిన నిధులు ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో సుమారు 18,000 మంది దొంగ ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించారు.

శాఖల వారీగా 'దోపిడీ' లెక్కలు: అక్రమాల్లో ప్రధానంగా మూడు శాఖలు అగ్రస్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది.. మున్సిపల్ శాఖ ఇక్కడ సుమారు 4,000 మంది బినామీలు ప్రభుత్వ సొమ్మును గుంజుతున్నారు.

ఆరోగ్య శాఖ : ఈ విభాగంలో దాదాపు 6,000 మంది డబుల్ పేర్లతో అక్రమంగా జీతాలు పొందుతున్నారు.

సెక్రటేరియట్: ఉన్నతాధికారుల అండతో కొందరు అవుట్ సిబ్బంది ప్రభుత్వ విధులకు రాకుండా, ఐఏఎస్ అధికారుల ఇళ్లలో వ్యక్తిగత పనుల కోసం వినియోగించబడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హోం శాఖ జాప్యం.. అస్పష్టత వెనుక అసలు కారణమేంటి? మిగిలిన శాఖలన్నీ వివరాలు సమర్పించినా, హోం శాఖ మాత్రం డేటా ఇచ్చేందుకు వెనుకాడుతుండటం అనుమానాలకు తావిస్తోంది. పోలీసు ఉన్నతాధికారులు తమ వ్యక్తిగత పనుల కోసం అవుట్ సోర్సింగ్ సిబ్బందిని వాడుకుంటున్నారనే ఆరోపణల నేప థ్యంలోనే ఈ ఆలస్యం జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

సర్కార్ యాక్షన్ ప్లాన్ ఆక్రమార్కులపై ఉక్కుపాదం :

ఈభారీ కుంభకోణాన్ని మూలాల నుంచి పెకిలించేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, ఫైనాన్స్ సెక్రటరీలతో కూడిన ఈ కమిటీ, నిబంధనలను కఠినతరం చేయడంపై నివేదిక ఇవ్వనుంది. ఈదిశగా చర్యలు చేపడితే ఏటా ప్రభుత్వానికి రూ.160 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. ఈభారీ దోపిడీపై సమగ్రవిచారణ జరిపి, అవినీతి ఏజెన్సీలను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి, దోషులకు సహ కరించిన అధికారులను కఠినంగా శిక్షించాలని బక్క జడ్సన్, మాజీ ఏపీపీసీసీ చైర్మన్ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేశారు. అవుట్ సోర్సింగ్ జరుగుతున్న అంతులేని అవినీతి వ్యవహారాలపై మరిన్ని ఆధారాలతో మరో కథనం అక్షరం అవినీతిపై అస్త్రం' ద్వారా వెలుగులోకి తీసుని రానుంది 'ఆదాబ్ హైదరాబాద్' 'మా అక్షరం అవినీతిపై అస్త్రం'.

ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక నరకయాత అనుభవిస్తూ, కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు మానసిక క్షోభ మిగులుస్తూ, జీవితం మీద ఆశను కోల్పోయి ఆత్మహత్యలకు యువతను చూస్తున్నాం.. చరిత్రలో వారి రక్తాక్షరాలను కన్నీళ్లతో గమనిస్తున్నాం. అలాంటి తరుణంలో ఒక్క ఉద్యోగం చేస్తూ అయిదు చోట్ల సంతకాలు చేస్తూ అయిదు జీతాలు తీసుకుంటున్న ప్రబుద్ధులు ఉన్నారంటే నమ్మగలమా..? నమ్మలేము కానీ ఇప్పుడు అదే జరుగుతోంది.. ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ వ్యవహారంలో భారీ ఎత్తున స్కాం నడుస్తోంది.. సేవా దృక్పథంతో మొదలైన అవుట్ సోర్సింగ్ వ్యవస్థ ఇప్పుడు అవినీతికి పరాకాష్టగా తయారయ్యింది.. విస్తుపోయే వాస్తవాలు కళ్ళు చెదిరేలా చేస్తున్నాయి.. ఇటీవల బయటపడ్డ బినామీ ఉద్యోగాల వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది.

# శ్రమజీవి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామినేని హిమవంత రావు విగ్రహ ఆవిష్కరణ

- విగ్రహం ఆవిష్కరణ తెలంగాణరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాయల నాగేశ్వరరావు సామినేని రమేష్








**మధిర ఆర్ సి మన ప్రజావాణి ఏప్రిల్ 12:** ఖమ్మం జిల్లా కేంద్రం నడిబొడ్డున పి ఆర్ టి యు జిల్లా కార్యాలయం నందు మన గ్రామవాసి అయిన కీర్తిశేషులు!! గౌరవనీయులు సామినేని హిమవంతరావు విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం తన వద్ద రాజకీయ పాఠాలు నేర్చుకొని గురువును మించిన శిష్యుడిగా ఎదిగిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేత ఆవిష్కరించబడుతుంది ఎందుకు అతను ఒక సాధారణ బడిపంతులు రోడ్డు మార్గం సరిగా లేకున్నా కాలినడకన మరియు సైకిల్ పై వెళ్లి పిల్లలకు పాఠాలు నేర్పుతూనే తన సోదరుడు అప్పట్లో ఖమ్మం జిల్లాను శాసిస్తున్న సామినేని ఉపేంద్రయ్య అడుగుజాడల్లో నడుస్తూ సమాజానికి సేవ మార్గాన్ని వేసినారు. తనతో పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న అందరికీ వారి హక్కులు వారు పొందాలని తను సొంత ఆలోచనతో పి ఆర్ టి యు అనే ఉపాధ్యాయుల సంఘమును స్థాపించారు ఆనాడు పి ఆర్ టి యు సంఘం పేరుతో రాజధానితోపాటు మరెన్నో చోట్ల ప్రజాసేవ చేసినారు రాజకీయ ప్రవేశం తను ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవం మరియు సామాజిక స్పృహ తెలిసిన వ్యక్తిగా గుర్తించి వీరికి ఆనాటి తెలుగుదేశం పార్టీ టీచర్( ఎం ఎల్ సి) ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికైన నాటినుండి ఉద్యోగస్తుల కొరకు పోరాడి వారి హక్కులను వారికి సాధించి పెట్టినారు. ఆ సందర్భంలో ఎక్కువ మంది ఉద్యోగులు పిఆర్టియు సంఘం లోనే ఉన్నారుఎమ్మెల్సీ అనంతరం అంతటితో ఆగక ఖమ్మం జిల్లా మార్కెట్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించినారు ఆనాటి నుండి జిల్లా రైతాంగానికి మేలు జరిగేలా చాలా కృషి చేసినారు. అంతేకాక తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేసినారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి:- మేడేపల్లి గ్రామంలో 1980 సంవత్సర కాలంలో సుమారుగా 380 ఇండ్లు వాటికి మరుగుదొడ్లు కట్టించి అప్పటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ని తన సొంత గ్రామానికి తీసుకొచ్చి సామినేని ఉపేంద్రయ్య కాలనీ పేరుతో 380 ఇండ్లను ప్రారంభింప చేసినారు. ఆ రోజుల్లో ఒక ముఖ్యమంత్రి గారిని మారుమూల గ్రామమైన మేడేపల్లికి తీసుకురావడం అతిశయోక్తి కాదు అని చెప్పుకోవచ్చు ఆ రోజు నుండి గ్రామాభివృద్ధి కొరకు ఎంతో పాటు పడ్డారు విశాలమైన రోడ్ల నిర్మాణం మోడల్ కాలనీగా ఇండ్ల నిర్మాణం చేసినారు

వ్యవసాయంలో రారాజు సామినేని హిమవంతరావు వ్యవసాయం చేయడంలో ఆయనను మించిన రారాజు లేరని చెప్పవచ్చును వ్యవసాయంలో కొత్త కొత్త పద్ధతులను సృష్టిస్తూ అన్ని రకాల పంటలు పండించారు జిల్లాలో పామాయిల్ సాగును పరిచయం చేయడంలో ఆయన పాత్ర చాలా ముఖ్యమైనది సేంద్రీయ వ్యవసాయం పేరుతో తన సొంత పొలంలో ప్రయోగాలు చేస్తూ కషాయాలు తయారు చేస్తూ రైతులకు ఎంతో మేలు చేసినారు ప్రజలకు ఆర్గానిక్ పంటలను రుచి చూపించడంలో సుభాష్ పాలేకర్ తర్వాత సామినేని హిమవంతరావు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. గ్రామంలో కూడా రైతులకు వ్యవసాయ పనిముట్లు సేంద్రియ ఎరువులు, విత్తనాలు మరియు అమినోయాసిడ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. తనతోపాటు జిల్లాలో మరియు గ్రామంలోని రైతులను ఇతర రాష్ట్రాల్లో రైతు శిక్షణ తరగతులకు హాజరు పరిచి సేంద్రీయ వ్యవసాయంలో మెలుకులను తెలియపరిచారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి:- ఈ విధంగా ఎందుకు అంటున్నామంటే తన సొంత గ్రామంలో రైతు పొదుపు సహకార సంఘం పేరుతో 50 మంది సభ్యులతో ఎం ఏ సి టి సొసైటీ ద్వారా నిబంధనలకు లోబడి స్థాపించిన రైతు పొదుపు సహకార సంఘం ఈరోజు సుమారు 600 మంది సభ్యుల తోటి సుమారు 10 కోట్ల టర్నోవర్ తో నడుస్తుంది అంటే ఇదొక గవర్నమెంట్ సంస్థ కాదు అంతకంటే బడా వ్యాపారుల వర్తక సంఘం కాదు ఇది ఒక బడుగు బలహీన వర్గాల పొదుపు సంఘం. ఒక తండ్రి తన ఆడబిడ్డకు పెళ్లి చేయడానికి బయపడలేదు, ఒక పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి వెనకడుగు వేయలేదు, తన పిల్లలని ఇతర దేశాలకు చదువుల కొరకు పంపేందుకు ఒక తండ్రి ఏ సంస్థల చుట్టూ తిరగలేదు, ఒక ఆడపడుచు తన జీవితకాల కోరిక బంగారం కొనుక్కోవడానికి ఆశ చంపుకోలేదు అధైర్య పడలేదు ఒక మధ్య తరగతి వాడు తన కుటుంబ పోషణ కొరకు ఎక్కడ తన జీవితాన్ని తాకట్టు పెట్టలేదు కారణం సొంత ఆటో రిక్షా కొనుక్కున్నాడు కాబట్టి పై విధంగా అందరి ఆశలు ఆశయాలు తీర్చుకోవడానికి కారణం ఒక్కటే ఆ రైతు పొదుపు సహకార సంఘం స్థాపించి ఒక రూపాయి 25 పైసలు వడ్డీకి ఎటువంటి తాకట్టు లేకుండా లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఈరోజు నిలిచారు. ఇదే సంఘం పేరుతో పలు సేవా కార్యక్రమాలు గ్రామంలో చేపట్టారు చెట్లు నాటడం బడి పిల్లలకు అల్పాహారం వంటి ఎన్నో కార్యక్రమాలకు వారు శ్రీకారం చుడితే వారి వారసులు సామినేని రమేష్ వారి ఆశయాలను అగ్రస్థానంలో నిలుపుతూ సంఘాన్ని బలోపేతం చేస్తూ ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే పేద బడుగు బలహీన వర్గాల వారికి వడ్డీ లేకుండా 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఇంతటి మహానుభావులు మహనీయులు మహోన్నతమైన వ్యక్తి విగ్రహం ఒక పి ఆర్ టి యుఆఫీసులోనే కాదు ప్రజలు ప్రతి ఒక్కరి గుండెల్లో ఎప్పుడూ పెట్టుకొని ఉంటారని ఆశిస్తూ....... జోహార్! అమరజీవి సామినేని హిమవంతరావు జోహార్!! జోహార్!!

ఇంతటి మహనీయులు ఉన్న మన గ్రామంలో నేను పుట్టడం నాకెంతో గర్వకారణం జైహింద్

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి



**ప్రజావాణి శాయంపేట:** మండలంలోని మైలారం వాస్తవ్యులు దుదిపాల అరుంధ-జోగిరెడ్డి గార్ల పుత్రుడు చి.సందీప్ రెడ్డి,చి.ల.సౌ వర్షిత రెడ్డి గార్ల వివాహ మహోత్సవం చీూ= కన్వెన్షన్ హాల్ గూడప్పాడ్ నందు జరిగింది ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీమతి శ్రీ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర నాయకులు రాయరాకులు మొగిలి మండల అధ్యక్షులు రామకృష్ణ మండల కార్యదర్శి మేకల సుమన్ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరున్నారు

# పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విశిష్ట ఫలితాలు

- వివిధ విభాగాల్లో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన.
- ఎంపీసీలో నిఖిల్, భార్గవ్ 970 మార్కులతో మెరుపు.
- ఒకేషనల్ కోర్సుల్లోనూ మంచి ఫలితాలు.
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రామకృష్ణ.

**తిరుమలయపాలెం,ప్రజావాణి, ఏప్రిల్ 12:** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 54 శాతం, ద్వితీయ సంవత్సరంలో 45 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మామిడి నిఖిల్, సొంటి భార్గవ్ ఇద్దరూ 970 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. బైపీసీ విభాగంలో పి. మైథిలి 802 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో కొమ్ము ప్రణయ్ 599 మార్కులు సాధించారు. హెచ్ఈసీ విభాగంలో పి. దీప్తి 875 మార్కులు సాధించారు. ఒకేషనల్ విభాగంలో ఏసిపి గ్రూపులో బి. త్రివేణి 908, ఏ.రమాదేవి 904, ఎస్, శాంభవి 903 మార్కులు, ఈటీ గ్రూపులో ఏ. మహేష్ 838 మార్కులు, ఎంఈ గ్రూపులో షేక్ మొఘలా సాహెబ్ 712 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో గోకినపల్లి యామిని 467 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో పోలోజు విశ్వజ 364 మార్కులు, సీఈసీ విభాగంలో సాయి సాద్విక్ గౌడ్ 278 మార్కులు, హెచ్ఈసీ విభాగంలో ధరావత్ గణేష్ 317 మార్కులు సాధించారు. ఒకేషనల్ విభాగంలో ఏసిపి గ్రూపులో పాసిని నవీన్ 471 మార్కులు, ఈటీ గ్రూపులో పిల్లి అఖిల్ 416 మార్కులు, ఎంఈ గ్రూపులో రాంజీ వినయ్ కుమార్ 449 మార్కులు సాధించారు.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. రామకృష్ణ అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల ఆరోగ్యమే మోడీ ప్రభుత్వ లక్ష్యం

- మట్ట పవన్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు



**జమ్మికుంట ఏప్రిల్ 12 (ప్రజావాణి):** దేశ ప్రజల ఆరోగ్యం కాపాడడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యం అని బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి అన్నారువేసవికాలంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల మట్ట పవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ,సమయానుకూలంగా ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్న నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి అవసరం అని అన్నారు.పేద మధ్య తరగతి కుటుంబాల కష్టాలను అర్థం చేసుకుని తీసుకున్న ఈ నిర్ణయం నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమని, సాధారణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమనిఆయనపేర్కొన్నారుప్రత్యేకంగా వేసవికాలంలో ధరల భారంతో ఇబ్బందులు పడే ప్రజలకు మూడు నెలల బియ్యం ఒకేసారి అందించడం గొప్ప ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవడం నరేంద్ర మోడీ దూరదృష్టికి నిదర్శనమని పవన్ రెడ్డి కితాబిచ్చాడు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇలాంటి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల ఆహార భద్రతను బలోపేతం చేసుకోవాలని పవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ...

- భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు.
- ఘనంగా స్వర్ణగిరిషుని దివ్య విమాన రథోత్సవం.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12:** తెలంగాణ ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం రోజు శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటల 30 నిమిషాలకు స్వర్ణగిరి క్షేత్రంలోని స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు గిరి ప్రదక్షిణ యొక్క విశిష్టతను విచ్చేసిన భక్తులకు వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి సుమారు 250 మంది భక్తులు పాల్గొని స్వామివారి గోవింద నామాలను స్మరిస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోని దివ్యాను భూతిని పొందారు. సాయంత్రం 6:30 నిమిషాలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవానికి ఆలయ ఈవో అమర్నాథ్ , ఆలయ సిపిఆర్ఓ సాయిబాబా , సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగి మహతానందాన్ని పొంది ఆనంద పరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గిరి ప్రదక్షిణ చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచి నీరు , మజ్జిగను పంపిణీ చేశారు. అలాగే వచ్చేది వేసవికాలం దృశ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లను ఏర్పాటు చేయడంతో పాటు చంటిపిల్ల తల్లులకు ఫీడింగ్ రూమ్స్ , ఆలయ ప్రాంగణం చుట్టూ భక్తులకు కాళ్ల మంటలు రాకుండా చల్లగా ఉండే విధంగా పెయింట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# నియోజకవర్గ లో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్

- ఏళ్ల కల నెరవేరుతున్న తరుణంలో లబ్ధిదారులు భావోద్వేగం
- హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు
- ఏప్రిల్ చివరి వారంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు







**జమ్మికుంట ఏప్రిల్ 12 (ప్రజావాణి):** సొంతింటి కల అనేది ప్రతి పేదవాడి కల అని అలాంటి కలను కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్, వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం,కొత్తపల్లి,ఇల్లంద కుంట మండల పరిధిలోని కనగర్తి,కమలాపూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్, గోపాల్ పూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.లబ్ధిదారులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.జీవితంలో ఇళ్లు కట్టుకుంటామా లేదా అని ఆందోళన చెందామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలోనే మాకు ఇళ్లు మంజూరు చేసిందని మా కలలకు జీవం పోసిన కాంగ్రెస్ పార్టీకి,ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని,ఏప్రిల్ చివరి మాసంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుడుతున్నామని దీని ద్వారా మరింత మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవాలనే కోరిక నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,మండల,పట్టణ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మైనారిటీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గోలను కొండ , కొల్లూరు , మందన పల్లి , అలాగే ఆలేరు పట్టణ మార్కెట్ యార్డులో ఆదివారం రోజు వరి ధాన్యం కొనుగులు కేంద్రాలను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని..కనీస మద్దతు ధర ఎంఎస్పిప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు న్యాయం జరుగు తుందని తెలిపారు. మధ్య వర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగు నీరు , తూకం యంత్రాలు , గన్నీ సంచులు , రవాణా సదుపాయాలు అందుబాటు లో ఉంచినట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా , తేమ శాతం సరైన స్థాయిలో ఉంచి తీసుకు రావాలని విప్ సూచించారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరిత గతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు రైతులు పాల్గొన్నారు.

# పలు గృహప్రవేశ వివాహ నిశ్చితార్థ వేడుకలకు హాజరైన

- శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట ఏప్రిల్ 12( ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈరోజు పట్టణ సంబంధిత పలు గృహప్రవేశ, వివాహ నిశ్చితార్థ వేడుకలకు స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి హాజరై పలు గృహ యజమానులకు నూతన దంపతులు కాబేయే నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ చింతల శ్రీనివాస్, పొనగంటి రాము, నాయకులు పాల్గొన్నారు..

# పాపిరెడ్డి కాలనీ ఫంక్షన్ హాల్ దుస్థితి -- ప్రజలతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 12(మన సమగ్ర ప్రజావాణి ):-** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను, బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్,బీఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ ఫంక్షన్ హాల్‌ను కేసీఆర్ గారి ప్రభుత్వ కాలంలో ప్రజల సౌకర్యార్థం నిర్మించగా,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తిగా పాడైపోయిన పరిస్థితిలో ఉంది.గత కొంతకాలంగా రవి యాదవ్ ఈ హాల్‌ను శుభ్రపరచి ప్రజల వినియోగానికి అనుకూలంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ,ప్రస్తుత ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే కేవలం రెండు రోజుల క్రితం పైపై శుభ్రత పనులు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారు.ప్రస్తుతం హాల్ పరిస్థితి ఇలా ఉంది:విద్యుత్ సరఫరా పూర్తిగా లేదు,స్విచ్‌బోర్డులు పనిచేయడం లేదు,ఫాంలేవు,ఫాల్స్ సీలింగ్ పూర్తిగా దెబ్బతింది,నీటి సరఫరా లేదు, కిచెన్ పూర్తిగా ఖాళీగా,పాడైన స్థితిలో ఉంది, బాత్‌రూములు అస్వచ్ఛంగా ఉండి దుర్వాసన వస్తోంది.ఇలాంటి దుస్థితిలో ఉన్న హాల్‌ను చూపిస్తూ స్థానిక ఎమ్మెల్యే “ఇప్పుడు పెళ్లిళ్లు చేసుకోవచ్చు” అని చెప్పడం ఎంత వరకు సమంజసం.ఇదే పరిస్థితిలో ఈ రోజు ఒక పెళ్లి కార్యక్రమం నిర్వహించడం ప్రజలపై జరుగుతున్న అన్యాయం కాదా,ఈ సందర్భంగా రవి యాదవ్ తీవ్రంగా స్పందిస్తూ “ప్రజల సౌకర్యాల కోసం నిర్మించిన హాల్‌ను ఈ స్థాయికి తీసుకురావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే,”అని మండిపడ్డారు.ఈ ఫంక్షన్ హాల్‌లో కింది సౌకర్యాలను వెంటనే అందుబాటులో ఉంచాలి:విద్యుత్తు, నీటి సరఫరా,వంటగది పరికరాలు,సమగ్ర మరమ్మతులు,పారిశుధ్య చర్యలు,కాపలాదారు.ప్రజల హక్కులను విస్మరిస్తే, బీఆర్ఎస్ కుటుంబం తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రవి యాదవ్ హెచ్చరించారు.


# ఆపదలో అండగా నిలిచిన కానిస్టేబుల్ దినేష్ శభాష్ పోలీస్



**ప్రజావాణి శాయంపేట :** మండలం లోని పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కోగిల దినేష్ మానవత్వాన్ని చాటుకున్నారు మృతుని కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయం పిల్లల చదువుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అదే గ్రామానికి చెందిన కోకిల రాజు (జానీ) అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా దినేష్ తన వంతుగా రూ.3 వేల ఆర్థిక సహాయం అందజేసి, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అంతేకాకుండా, మృతుని పిల్లల చదువుకు భవిష్యత్తులో కూడా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.కష్టాల మధ్య నుంచి ఎదిగిన దినేష్, తన స్వగ్రామంలో ఎవరైనా ఆపదలో ఉన్నారంటే ముందుండి సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సేవాభావాన్ని గ్రామస్థులు ప్రశంసిస్తూ “శభాష్ పోలీస్” అంటూ అభినందిస్తున్నారు.

# న్యూ చైతన్య జూనియర్ కాలేజ్ పాల్వంచ విజయ కేతనం

- ఇంటర్మీడియట్ ఫలితాల్లో న్యూ చైతన్య జూనియర్ కాలేజ్ ప్రభంజనం



**పాల్వంచ/మన ప్రజావాణి (ఏప్రిల్ 12):** పాల్వంచ గడ్డపై విద్యా కుసుమాల అద్భుత ప్రదర్శన! కష్టపడే తత్వం, క్రమశిక్షణతో కూడిన బోధనే మా విజయ రహస్యం. రాష్ట్రస్థాయిలో మెరిసిన మా ఆణిముత్యాలు, కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే ఎంత కష్టమైన అంత సులువుగా అవుతుందని మా విద్యార్థులకు ఇదే మా సూచనలు. మా విద్య కుసుమాల ప్రభంజనం వివరాలు:సీనియర్ ఏంపిసి విభాగం (టాప్ స్కోర్స్): అసాధారణ ప్రతిభతో గణితం, విజ్ఞాన శాస్త్రంలో సత్తా చాటారు. ఎస్కే నాయీమా బేగం. 971/1000, కె.రిషిక 970/1000,బి.భాను జ్యోతి 970/1000, ఎల్.నందు, 970/1000, జి.మనోహర్ 938/1000, బి.గీతిక శ్రీ 934/1000, ఎస్.మనోజ్ కుమార్ 928/1000, జి.హరిణి 916/1000, ఎస్కె జోహార్ ఫాతిమా 902/1000,సీనియర్ బైపిసి విభాగం (టాప్ స్కోర్స్): వైద్య రంగం వైపు వేగంగా అడుగులు వేస్తూ.. సి.హెచ్ సృజన 985/1000, ఎస్కె అస్మా 974/1000, బి.అను, 925/1000,విజయం ఒక అలవాటు.. అది మా విద్యార్థులకు సొంతం... కష్టపడి చదివిన విద్యార్థులకు, వెన్నుముకగా నిలిచిన తల్లిదండ్రులకు, నిరంతరం శ్రమించిన మా అధ్యాపక బృందానికి హృదయపూర్వక అభినందనలు. న్యూ చైతన్య జూనియర్ కాలేజ్, పాల్వంచ కాంటాక్ట్ నెంబర్ 9247881811, 9676727482, 9963384221, మేనేజ్మెంట్ కె.వి సుబ్బారావు, జే.దాసు, ఎస్ సంపత్ “నాణ్యమైన విద్యకు నిలువుటద్దం.. న్యూ చైతన్య జూనియర్ కాలేజ్ పాల్వంచ” అని తెలిపారు.

## ఇంటర్మీడియెట్ ఫలితాలలో పీఎం శ్రీ గడ్డిపల్లి 'మోడల్ స్కూల్, గరిడేపల్లి (మం॥) విద్యార్థుల ప్రభంజనం





**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 12:** ఈ రోజు ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో పి ఎం శ్రీ మోడల్ స్కూల్, గడ్డిపల్లి, గరిడేపల్లి (మం॥) విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ పాఠశాల నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బెల్లంకొండ.యామిని (931/1000) మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది తర్వాత స్థానంలో కె. సంజన (882/1000) మార్కులు సాధించింది. రెండవ సంవత్సరం బైపీసీ లో సలిగంటి.లక్ష్మి (858/1000) మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానం లో జె . స్రవంతి (788/1000) నిలిచింది. రెండవ సంవత్సరం సీఈసీ విభాగంలో టీ. మౌనిక (511/1000), మొదటి స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో డి. లక్ష్మీ ప్రసన్న (327/470) ప్రథమ స్థానం లో నిలువగా, బైపీసీ విభాగంలో ఎస్. సుప్రియ (343/440) మొదటి స్థానం సాధించింది. సీఈసీ విభాగం లో ఎ.కీర్తన (227/500) మొదటి స్థానంలో నిలిచింది. విద్యార్థులు మండల స్థాయిలో మొదటగా నిలిచినందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్నకుమారీ గారు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని



**రాయికల్, ఏప్రిల్ 12 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన గూడూరి రాము- భాగ్యశ్రీల కుమార్తె గూడూరి శ్రీవైష్ణవి ఆదివారం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతుండగా, కూతురికి మంచి మార్కులు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు.

## బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన
- సర్పంచ్ గాజె రవళి -శ్రీనివాస్



**బెజ్జంకి, ఏప్రిల్ 12(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ గాజె రవళి--శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ గ్రామ అభివృద్ధియే తన లక్ష్యమని తెలిపారు.గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, భైర సంతోష్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపన్న



**రేగొండ( ప్రజావాణి):-** ఈరోజు హనుమకొండ లోని చింతగట్టు క్యాంపు S P R ఫంక్షన్ హాల్ లో భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రానికి చెందిన కురాకుల సుభద్ర-చిన్నమల్లయ్య గార్ల కుమారుడు నవీన్ వెడ్స్ రవళిక గార్ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు మరియు పెద్దకొడపాక గ్రామ వాస్తవ్యులు ఈమ్మిడిశెట్టి మంజుల- సదానందం కుమారుడు వెంకటేష్ వెడ్స్ సృజన వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించిన లిబిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపయ్య లి వారి వెంట బిజెపి రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ దుబాసి సహదేవ్ తదితరులు ఉన్నారు

## కేసీ క్యాంప్ శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ





**జమ్మికుంట ఏప్రిల్ 12( ప్రజావాణి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 21వ తేది మంగళవారం పెద్ద పాపయ్య పల్లె ఉప మండల కేంద్రంలో పెద్ద పాపయ్య పల్లె చిన్న పాపయ్య పల్లె ఉప్పల్ నర్సింగాపూర్ దమ్మక పేట కాట్రపల్లి 5 గ్రామాలతో నిర్వహించబోయే కేసీ క్యాంప్ శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది కావున కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని గోడ పత్రిక ఆదివారం ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షులు గూడూరి మల్లారెడ్డి సంయుక్త కార్యదర్శి సర్వోత్తమ్ రెడ్డి చైతన్య రెడ్డి ఉపాధ్యక్షులు కిషన్ ఏబీవీపీ కరీంనగర్ విభాగ సంఘటన మంత్రి రామకృష్ణ బీజేవైఎం నాయకులు నరెడ్ల ప్రవీణ్ గోస్కుల అజయ్ శ్రీ చరణ్.సమితి సభ్యులు పాల్గొన్నారు.

# గంపెడు సమస్యల్లో గంగ పుత్రులు...

- ఉపాధి లేక వలసలు వెళ్తున్న ఉద్దాన మత్స్య కారులు
- ఆలు బిడ్డలను ,ఉన్న ఊరుని విడిచి ఉపాధి కోసము ఉద్దాన మత్స్య కారులు వలసలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.
- సముద్రము లో చేపలు వేటను నిషేధించిన సర్కార్
- 61 రోజులు పాటు సముద్రము లోకి వేటకు వెళ్ళకూడదు.
- నిబంధనలు ఉల్లంఘిస్తే మత్స్య కారులు పై చర్యలు తప్పవు










**పలాస ప్రజావాణి ప్రతినిధి :** సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న ఉద్దాన ప్రాంత గంగ పుత్రుల కుటుంబాలకు తప్పని అర్థిక ఇబ్బందులు . ఉన్నాయి. ప్రధానంగా ఉద్దాన ప్రాంతము లోని వజ్రపు కొత్తూరు మండలం, సోంపేట మండలం అలాగే సంత బొమ్మాలి మండలాలకు చెందిన గంగ పుత్రులు సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు.ఇక్కడ వేట సాగక పోవడము వల్ల కుటుంబాలు గడించేందుకు ఉపాది కోసం గోవా, విశాఖ, ఉత్తర ప్రదేశ్, బెంగాల్ లాంటి ప్రాంతాల్లో ను సముద్రము లోనీ వేట కోసం ఇక్కడ నుంచి వేలాది కుటుంబాలు వలసలు వెళుతున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దేంతో ఇక్కడ గంగ పుత్రులు సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు..61రోజులు వేటకు కూడదని సర్కారు నిషేధము ఉద్దాన ప్రాంతము లో సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారికి గోరు చెట్టుపై రోకలి బండలాంటిది వేట నిషేధము అని ఇక్కడ మత్స్య కారులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.అసలే ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్న తమకు వేట నిషేధము వల్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు తప్పవని మత్స్య కారులు విచారం వ్యక్తము చేస్తున్నారు.. వేట నిషేధము కాలము లో మత్స్య కారులు ను ఆదుకోవాలని గంగ పుత్రులు అవేదన వ్యక్తము చేస్తున్నారు..

# సిరిసిల్ల విద్యుత్ సంస్థలో అవకతవకలు..?

- పదోన్నతులు, నియామకాలపై పెద్ద ఎత్తున ఆరోపణలు.
- 60:40 రూల్స్ అమలుపై సందేహాలు.
- కార్మికులపై ఒత్తిళ్లు, నిరుద్యోగులకు అన్యాయం అంటూ ఆగ్రహం.



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ సంస్థ పనితీరుపై పలు కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఒక అధికారి వ్యవహారశైలి చుట్టూ తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్ కలెక్టర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి ఏఈఓ స్థాయికి చేరుకున్న ఆయన, కిందిస్థాయి ఉద్యోగులపై ఒత్తిళ్లు తీసుకువస్తూ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు అందిస్తున్నారని సమాచారం.ఈ నివేదికల ఆధారంగా పలువురు కార్మికులు, ఉద్యోగులు సస్పెన్షన్‌కు గురవుతూ మానసిక ఒత్తిడికి లోనయ్యారని బాధితులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిని ప్రమోషన్ల విషయంలో భయభ్రాంతులకు గురిచేస్తూ, ప్రశ్నించిన వారిపై ఎంక్వైరీ పేరుతో కక్ష సాధింపు చర్యలు తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.విద్యుత్ సంస్థలో అమలవాల్సిన 60 శాతం ప్రమోషన్లు, 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ అనే నియామక విధానం సక్రమంగా అమలు కావడం లేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ నిబంధనలకు అడ్డంకులు సృష్టిస్తూ, జిల్లా నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను కొందరు అక్రమంగా మళ్లిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.డిస్కమ్స్‌లో జూనియర్ అసిస్టెంట్, జూనియర్ లైన్ మెన్,సబ్ ఇంజనీర్, పోస్టుల భర్తీ జరుగుతున్నప్పటికీ, అవ్వి సెస్ లో జరగడం లేదు.సెస్ లో ఉద్యోగాలు నిజముగానే అర్హులకు దక్కుతున్నాయా..? అన్న సందేహం వ్యక్తమవుతోంది. “ఉద్యోగాలు ఎవరికీ ఎలా ఇస్తున్నారు..?” అని జిల్లా నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పని చేసే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది కష్టపడుతుంటే, కార్యాలయాల్లో కూర్చున్న అధికారులు పెత్తనం చేయడం సరైంది కాదని కార్మికులు అంటున్నారు. సంస్థకు వెన్నెముకగా భావించే అసిస్టెంట్ లైన్‌మెన్‌ల పట్ల చులకన చూపడం శోచనీయమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇక అకౌంట్స్ విభాగంలో కూడా లోపాలు ఉన్నాయని తెలుస్తోంది. కొత్త టెక్నాలజీల అమలులో జరిగిన తప్పిదాల వల్ల సంస్థకు భారీ నష్టం వాటిల్లినట్టు సమాచారం. ఇతర విద్యుత్ సంస్థల మాదిరిగా సరైన విధానాలు అనుసరించకపోవడం వల్ల ఆర్థిక భారం పెరిగిందని అధికారులు అంతర్గతంగా ఆరా తీస్తున్నారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, వినియోగ దారులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, వినియోగదారులు కోరుతున్నారు.

# పలాస జంట పట్టణాల్లో విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు

- నీటి సుద్ద జలము పేరుతో దోపిడీ సాగుతుంది.
- కొరవడిన అధికారులు నిఘా,?
- కానరాని బీఐ ఎస్ నిబంధనలు









**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ప్రస్తుతం వేసవి కాలం లో స్వచ్ఛ మైన తాగు నీరు కోసము ప్రజలు తహ తహ లాడుతుంటారు.. వీరి అవసరాలను ఆసరాగా చేసుకొని పలాస జంట పట్టణాల్లో సుద్ద జలము పేరుతో నాసిరకం నీరు అమ్మకాలు చేస్తున్న అధికారులు పట్టించు కోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు.ఇక్కడ నీటిశుద్ధి పేరిట దోపిడీ జరుగుతోంది. విచ్చలవిడిగా వెలుస్తున్న నీటిశుద్ధి కేంద్రాలు (ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్)పై అధికారుల నిఘా కరువైంది.విచ్చలవిడిగా వెలుస్తున్న ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల,అధికారుల నిఘా లేకుండా పోయింది దీంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇక్కడ వ్యాపారులు..మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలుఅసలు లేవు వారికి అందాల్సిన మామూలు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.ఇక్కడ నీటిశుద్ధి పేరిట దోపిడీ జరుగుతోంది. విచ్చలవిడిగా వెలుస్తున్న నీటిశుద్ధి కేంద్రాలు (ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్)పై అధికారుల నిఘా కరువైంది. దీంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు సరఫరా చేసిందే శుద్ధి నీరు అన్నట్లుగా ఉంటుంది. వాటర్ ప్లాంట్‌ల యజమాన్యాలు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించకుండా మినరల్ వాటర్ పేరుతో మాయాజాలం చేస్తున్నారు. కొన్నిచోట్ల అపరిశుభ్రమైన నీరు వస్తోంది. ప్రజారోగ్యాన్ని దెబ్బతిసే నీటి వ్యాపారానికి కళ్లెం వేయాల్సిన స్థానిక సంస్థలు, ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎక్కడా కానరావడం లేదు. పలాస మున్సిపాలిటీ తో పాటు నియోజకవర్గాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో దాదాపు 2 వేలకు పైగానే వాటర్ ప్లాంట్లు ఉన్నాయి.

అధికారులు జోక్యం చేసుకొని జంట పట్టణాల్లోనీ వాటర్ ప్లాంట్లు ను తనిఖీలు చేసి అసలు విషయం బయటకు వెల్లడి చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

## ఇంటర్ ఫలితాల్లో మంథని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ

- ఎంపీసీలో 987మార్కులతో శ్రీజ, 975 మార్కులతో పెండ్యాల శ్రీనిధిల ప్రభంజనం

**మంథని, ఏప్రిల్ 12:** 2026 ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు కాలేజీలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సత్తా చాటాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం తగ్గినా అత్యధిక మార్కులు కైవసం చేసుకుని మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. ఇంటర్మీడియట్ సీనియర్, జూనియర్ విభాగాల్లో ఉత్తమ మార్కులు సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. విద్యార్థులను ఆయా కళాశాలల అధ్యాపకులు అభినందించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కళాశాలకు చెందిన గుండోజు శ్రీజ 1000 మార్కులకు 987, పెండ్యాల శ్రీనిధి 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. బైపీసీ విభాగంలో శనిగరం సుధీష్ణ 1000 మార్కులకు గాను 961 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వేముల మహిత 470 మార్కులకు 464 మార్కులు, తోట హాసిని 458, బైపీసీ విభాగంలో కోడూరి శివాని 440 మార్కులకు గాను 434 మార్కులు, నాగుల లక్ష్మీ ప్రసన్న430 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో గన్నవరం సమవర్ధిని 500 మార్కులకు 421, హెచ్ ఈ సి విభాగంలో బోయిని శ్రీ లాలిత్య 500 మార్కులకు గాను 478 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, సహకరించిన అధ్యాపకులు వారి తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ బాలోజీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని గొప్ప ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





# గిరిజన సంక్షేమశాఖ గురుకులం కళాశాలలో ప్రభంజనం సృష్టించిన గిరిజన విద్యార్థులు

- ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా గురుకులం కళాశాల విద్యార్థుల హవా
- ఇంటర్మీడియట్ లో అత్యంత మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన పిఓ














**భద్రాచలం మన ప్రజావాణి (ఏప్రిల్ 12):** గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థుల యొక్క పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో బాలికలు 869 మంది పరీక్షలు రాయగా 748 బాలికలు పాసయ్యారని,121 మంది ఫెయిలయ్యారని, 86.00 పర్సంటేజ్ రావడం జరిగిందని, గత సంవత్సరం బాలికలు 79.00శాతం పాస్ అయ్యారని, ఈ సంవత్సరం బాలురు 589 మంది పరీక్ష రాయగా 444 మంది పాసయ్యారని, 145 మంది ఫెయిలయ్యారని 75.38 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 65.00 శాతం ఉందని, ఓవరాల్ గా 1456 పరీక్షలు రాయగా 1192 మంది బాల బాలికలు పాసయ్యారని 266 మంది ఫెయిలయ్యారని, 81.76శాతం వచ్చిందని, గత సంవత్సరం 73. 83 రిజల్ట్ వచ్చిందని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖమ్మం రీజియన్ లో టాపర్స్ ఎస్ఓఈ బాలురు ఖమ్మం యుగంధర్ ఎంపీసీ 468 మార్కులు, జోషిత్ ఎంపీసీ 467, ఆర్.చరణ్ ఎంపీసీ 466, సిఓఈ భద్రాచలం కృష్ణవేణి ఎంపీసీ 467, కీర్తన ఎంపీసీ 466, భావన బైపిసి 438, సిఓఈ బాలురు దమ్మపేట రాహుల్ ఎంపీసీ 466, అభిరామ్ ఎంపీసీ 466, యుఆర్జెసి బాలికలు వైరా రమ్య ఎంపీసీ 466, ఆర్జెసి బాలికలు సుదిమల్ల భాగ్యశ్రీ బైపిసి 436, ఆర్జెసి అంకం పాలెం పి.నందిని బైపిసి 436, ఆర్జెసి సుదిమళ్ళ చంద్రమౌళిక హెచ్ఈసి 490, ఆర్జెసి భద్రాచలం శ్రీలక్ష్మి సిఇసి 477, యుఆర్జెసి అన్నపురెడ్డిపల్లి బాలికలు శ్రీలక్ష్మి సీఈసీ 484, శాలిని సిఇసి 477 మార్కులు వచ్చాయని అన్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరములో బాలికలు 875 మంది పరీక్షలు రాయగా 803 మంది పాసయ్యారని,72 మంది పేలయ్యారని 91.77 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 87.00 పర్సంటేజ్ ఉందని, బాలురు 495 మంది పరీక్షలు రాయగా 436 మంది పాస్ అయ్యారని 59 మంది ఫెయిలయ్యారని 88.08 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 77.97 శాతంగా ఉందని, ఓరాలుగా 1370 మంది బాలబాలికలు పరీక్షలు రాయగా 1239 మంది పాసయ్యారని, 131 మంది ఫెయిలయ్యారని, 90.44 శాతం వచ్చిందని, గత సంవత్సరం 83.86 రిజల్ట్ ఉందని అన్నారు.ఖమ్మం రీజియన్ టాపర్స్ గా ఎస్ఓఈ బాలురు ఖమ్మం నితిన్ ఎంపీసీ 980, జస్వంత్ ఎంపీసీ 979, అఖిల్ ఎంపీసీ 972, గణేష్ బైపిసి 991, చరణ్ బైపిసి 979, యశ్వంత్ బైపిసి 971, సిఓఈ బాలికలు భద్రాచలం దివ్య బైపిసి 978, సింధు బైపిసి 977, ఆర్జెసి బాలికలు సుదిమల్ల సాయి ప్రసన్న బైపీసీ 978, కీర్తన బైపిసి 976, శివ జ్యోతిక సిఇసి 970, ఆర్జెసి బాలికలు భద్రాచలం అర్చన హెచ్ఈసి 963 మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని, ఖమ్మం రీజియన్ గురుకులం సమన్వయ అధికారి అరుణ కుమారి అన్నారు.

# కూటమి ప్రభుత్వ చొరవతో బోయకొండ గంగమ్మ దేవస్థానం ఆదాయం పెరుగుదల



**మన ప్రజావాణి చౌడేపల్లి మండలం ఏప్రిల్ 12:** శక్తి క్షేత్రంగా పేరొందిన బోయకొండ గంగమ్మ దేవస్థానం వార్షిక ఆదాయం గణనీయంగా పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఆదివారం దేవస్థానం పరిపాలన భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈవో ఉప కమిషనర్ జె. ఏకాంబరం మాట్లాడుతూ, గత సంవత్సరంలో రూ.12 కోట్లుగా ఉన్న ఆదాయం, ప్రస్తుత సంవత్సరంలో రూ.16 కోట్లకు చేరినట్లు తెలిపారు. దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాలు, యాత్రికుల సౌకర్యాల మెరుగుదల, అలాగే భక్తుల సంఖ్య పెరగడం వల్ల ఆదాయం పెరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా హుండీ ద్వారా మాత్రమే రూ.5.33 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు.కూటమి ప్రభుత్వ ప్రత్యేక దృష్టితో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. భవానీనగర్, గంగాపురం ఆలయం పరిసరాల్లో అభివృద్ధి, కొండకింద నుంచి మెట్ల మార్గం, పుష్కరిణి, పెద్ద భోగం--చిన్న భోగం ప్రాంతాల అభివృద్ధి, అమ్మవారి సన్నిధిలో క్యూలైన్ల ఆధునీకరణ, యాత్రికుల వాహనాల కోసం పార్కింగ్ సదుపాయాలు కల్పించడం వంటి పనులు పూర్తయ్యాయని చెప్పారు. అదనంగా, బోయకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు స్థల సేకరణ కూడా జరుగుతున్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో దేవస్థానం అభివృద్ధి వేగవంతమైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ మండల నాయకత్వం చొరవతో అభివృద్ధి పనులు పారదర్శకంగా సాగుతున్నాయని పేర్కొన్నారు.దేవస్థానంలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకోవడం వల్లే ఆదాయం పెరిగిందని అధికారులు తెలిపారు. యాత్రికుల వసతి గృహాలు, మౌలిక సదుపాయాల కల్పన పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయి.వార్షిక ఆదాయం పెరగడంపై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులకు, స్థానికులకు అభినందనలు తెలిపారు.

# సూరిబాబు హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి

- భోజన ప్రియులకు రుచికరమైన నాణ్యమైన ఆహారం అందించాలని ఆకాంక్ష



**మేడిపల్లి ఏప్రిల్ 12( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీలో సూరిబాబు ఆధ్వర్యంలో సూర్య చేపల పులుసు భోజనం,కోడికూర బగారబువ్వ హోటల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని హోటల్లో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజనం ప్రియులకు రుచికరమైన, నాణ్యమైన ఆహార పదార్థాలను అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కళాశాలలో విద్యార్థుల మార్కుల ప్రభంజనం

- స్టేట్ ర్యాంకులతో ప్రతిభ చాటున విద్యార్థినిలు




**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 12:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినీల ప్రభంజనం. ఆదివారం రోజున ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సింగరేణి మహిళా కళాశాల విద్యార్థినీలు స్టేట్ ర్యాంకులను సాధించి కళాశాల పేరును, వారి ప్రతిభను చాటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సింగరేణి విద్యా సంస్థల పేరు నిలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో విద్యార్థిని కస్తూరి అక్షర జ్యోతి 440 కి 436 మార్కులు, ఖుషి చక్ర చార్తి 440 కి 422 మార్కులు సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం విభాగంలో నల్లాని వైష్ణవి 470 కి 458, మాటేటి సాత్విక 470 కి 429, జంగపల్లి అంజలి 470 కి 416 మార్కులు సాధించారు. సీఈసీ ప్రథమ సంవత్సర విభాగంలో ముస్కాన్ సాతిమా 500 కి 450, కొండా లక్ష్మప్రసన్న 500 కి 406 సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో రౌద కాతున్ 1000 కి 937, సిహెచ్. వైష్ణవి 1000 కి 874, బి.స్రవంతి 1000 కి 795, బి శివాత్మిని బి. శివాత్మిని 1000 కి 754 మార్పులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించి కళాశాలకు పేరు తీసుకు వచ్చిన విద్యార్థినీయులను, వారి తల్లిదండ్రులను, కళాశాల ఉపాధ్యాయులను కళాశాల కరస్పాండెంట్ హిరాలాల్ ఉపాధ్యాయ అభినందించారు.

# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం..

- స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో హైటెక్ చలివేంద్రం ప్రారంభం..
- జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు..




**కోదాడ, ఏప్రిల్ 12/ ప్రజావాణి :** స్వర్ణ భారతి ట్రస్ట్ పేరిట సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ట్రస్ట్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ నాగుబండి రామ్మూర్తి, చక్క చెన్నయ్య ల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రం వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా స్వర్ణ భారతి ట్రస్టు సభ్యులు ఎంతగానో సేవ చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం, వైకుంఠ రథం, ఉచిత వైద్య శిబిరాలు ఇంకా ఎన్నో పేదలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతు నిస్వార్థంగా సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా చలివేంద్రానికి మంచినీరు, నిర్వహణకు ముందుకు వచ్చిన దాతలు చక్క హరిబాబు, వరగాని రామకృష్ణ, నాగు బండి రంగాలను ముఖ్య అతిధులు,ట్రస్ట్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీలా సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, ఇరుకుల్లా చెన్నకేశవరావు, యాదా శ్రీనివాసరావు,యాద సుధాకర్, కాటేపల్లి నరసింహారావు, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, కొండూరు మాధవి, వంకాయల స్వాతి, గుడుగుంట్ల సాయి, దేవరశెట్టి శంకర్రావు, మల్లేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్లల్లో ఆనందం

- అక్కల్ చెడలో గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తాం: ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట ఏప్రిల్ 12 (ప్రజావాణి):** సొంత గూడు లేని పేదలకు నీడ కల్పించాలనే ధ్యేయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. లబ్ధిదారులు పడిదం అనూష-రాకేష్ దంపతుల నూతన గృహప్రవేశం సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. గత పాలకులు పదేళ్ల కాలంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా కేవలం మాటలతో కాలక్షేపం చేశారని విమర్శించారు. దానికి భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం, పేదలు గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని గుర్తుచేశారు. నియోజకవర్గంలో గూడు లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని, పేదల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి సర్పంచులు భూక్య బుజ్జి సురేష్, కంది శ్వేత కృష్ణచైతన్య రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, ఉప సర్పంచ్ కక్కేర్ల రజిత శ్రీను, మాజీ నాయకులు బోనగిరి సారయ్య, వీరన్న నాయక్, బాదావత్ వీరు, ఆకుల అశోక్, ముత్యం భద్రయ్య, స్వామి నాయక్, చందర్, కిషోర్, కరెడ్ల శివ, ఒంటరి అశోక్,వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రేస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ..

- విద్యార్థుల విజయం గర్వకారణం
- రేస్ చైర్మన్ బాణాల వసంత రెడ్డి అభినందనలు.




**కోదాడ,ఏప్రిల్ 12/ ప్రజావాణి :** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన రెడ్డి శ్రీ తేజన్య ఎంపీసీ విభాగంలో 470కి 468 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు పొందగా, సిహెచ్ యామిని 467 మార్కులతో ద్వితీయ ర్యాంకు సాధించారు.అలాగే ఎన్. మౌనిక, జి. భవ్య శ్రీ, ఆర్. శ్రీనిజా రెడ్డి, జైనబ్లు 466 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత రెడ్డి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.విద్యార్థుల విజయానికి తోడ్పడిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థి



రేగొండ (ప్రజావాణి):-ఈరోజు వచ్చిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కనపర్తి గ్రామానికి చెందిన పోశాల అక్షయ తండ్రి వివేక్ గారికి 1000 మార్కులకు 992 మార్కులు రాష్ట్రస్థాయిలో సాధించారు గత సంవత్సరం కూడా 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లో రెండవ ర్యాంకు పదవ తరగతిలో కూడా 10/10 సాధించినారు ప్రభుత్వ గురుకులం కొడకండ్లలో చదివి కూడా కార్పొరేట్ కాలేజీలకు దీటుగా మార్కులు సాధిం చి భూపాలపల్లి జిల్లాకు మంచి పేరు తెచ్చారు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చైతన్య కాలేజీ ఖమ్మంలో ఇంటర్--I 467/470 మార్కులు సాధించిన శ్రీ హరిణి పవార్





భద్రాద్రి జిల్లా బ్యూరో మన ప్రజావాణి (ఏప్రిల్ 12): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో 546 మార్కులు సాధించిన వి.శ్రీ హరిణి పవార్ ఖమ్మం జిల్లాలోని శ్రీ చైతన్య కాలేజీ సౌధ కాంపస్ ఖమ్మంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. "ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ తెలంగాణ" రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో కళాశాలలో అత్యంత మార్కులు 467/470 సాధించిన గిరిజన బంజారా ఆణిముత్యం వి. శ్రీ హరిణి పవార్, తల్లిదండ్రులు వాంకుడోత్ పార్వతీ–హథీరామ్ నాయక్, బొమ్మలపల్లి గ్రామం, టేకులపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు తల్లితండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా టేకులపల్లి మండలంలోనే పనిచేస్తూనారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించి అందరికి ఆదర్శంగా నిలిచారు. అలాగే పై చదువులపై పట్టుదలతో చదవడానికి శ్రీ చైతన్య కాలేజీ సౌధ కాంపస్ ఖమ్మంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరింది. ఎంతో క్రమశిక్షణతో ఉండి, లెక్చరర్ లు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, బుద్ధిగా ఉండి కష్టపడి చదివి, కాలేజీలో అత్యుత్తమైన ఫలితాన్ని సాధించి మొదటి స్థానంలో నిలిచిందని తండ్రి హతిరాం తెలిపారు.

## అమీనాబాద్ మోడల్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం!

- ఇంటర్ ఫలితాల్లో మార్కుల పంట..
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి













చెన్నారావుపేట ఏప్రిల్ 12 (ప్రజావాణి):ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమీనాబాద్ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఆదివారం విడుదలైన ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి మరియు అధ్యాపక బృందం అభినందించారు.

ప్రథమ సంవత్సరం

ఎంపీసీ లో మెండే వినయ్ (458/470) ప్రథమ స్థానంలో నిలవగా, భూక్య నవీన్ (455), మన్నం ప్రవంతి (437) తర్వాతి స్థానాల్లో నిలిచారు.బైపిసి లో సోమ లక్ష్మీ గణేష్ (422/440) టాపర్‌గా నిలవగా, లింగాల సాత్విక్ (329), బండి అఖిల (292) ప్రతిభ చాటారు.

ద్వితీయ సంవత్సరం

ఎంపీసీ లో గంధం హాసిని 971/1000 మార్కులతో సంచలనం సృష్టించింది. మహమ్మద్ ఫరూక్ష్ ఖాదీర్ (918), దేవులపల్లి రంజిత్ (845) ఉత్తమ మార్కులు సాధించారు.బైపీసీ లో యుద్ధమారి అంజని (934/1000) అగ్రస్థానంలో నిలవగా, లక్క అంజలి (876), కూసా అనూష (873) రాణించారు.సీఈసీ లో జన్ను పూజిత (806/1000) ప్రథమ స్థానం సాధించగా, వాంకుడోత్ శ్రీవిద్య (636), బి. వైష్ణవి (577) ఉత్తీర్ణులయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థుల కష్టానికి, అధ్యాపకుల కృషితో తోడవడంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

## అఖిల భారత రైతు సంఘం జెండా ఆవిష్కరణ



చిలుకూరు ఏప్రిల్12(ప్రజావాణి):అఖిల భారత రైతు సంఘం స్థాపించ బడి 90 సంత్సరాలు అయిన సందర్భంగా సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం, పాత చిలుకూరు గ్రామం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు , ప్రముఖ కమ్యూనిస్ట్ కామ్రేడ్ గుజ్జుల కోటిరెడ్డి - చెమ్మమ్మ స్మారక ప్రాంగణంలో అఖిల భారత రైతు సంఘం జెండా సీనియర్ రైతు సంఘం నాయకులు కామ్రేడ్ కస్తూరి సైదులు ఆవిష్క రించటం జరిగినది .ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు గుజ్జుల ముత్తారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు దొడ్డావెంకటయ్య , సీనియర్ రైతు సంఘం నాయకులు పుట్టపాక అంజయ్యలు మాట్లాడుతూ రైతు సంఘం ఆవిర్భావం ,చరిత్ర, రైతు సంఘం చేసిన పోరాటాలు , కార్యకలాపాలను వివరించటం జరిగినది .ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కనకారావు,గంగిరెడ్డి రవీంద్ర రెడ్డి,బాలేబోయిన సైదులు ,కొండా రాములు,గంగిరెడ్డి రామిరెడ్డి (పెద్ద కాపు ),గంగిరెడ్డి గోవర్ధనరెడ్డి,బి.కనకమ్మ ,జి.మంగమ్మ ,బి.సీతమ్మ ,జనిగల రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కలలకు కళాకారులు ప్రాణం పోస్తున్న పల్లెలు....!

- రామాయణ నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులు
- ఇట్టి ప్రదర్శనను అభినందించిన గ్రామస్తులు
- రావణాసురుని వేషధారణలో ఆర్టీసీ ఉద్యోగి సావనపల్లి శ్రీనివాస్

వేములవాడ// ప్రజావాణి// (ఏప్రిల్ 12): R/C ఇంచార్జ్. తాటిపల్లి నరసింహ స్వామి.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో 9 /4 /26 నుండి 11 /4/ 2026 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా మహా భారత కళాకారులచే గత మూడు రోజులుగా కళాకారులు చేసిన ప్రదర్శన మంత్రముగ్ధులను చేసిందని పలువురు కొనియాడారు ముఖ్యంగా ప్రదర్శించిన ప్రదర్శన నాటకానికి ఒక ప్రత్యేక ఆకర్షణ నిలిచిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచి ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు మహిళా సంఘాల అధ్యక్షులు తో పాటు విశిష్టాధితులుగా చందుర్తి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు బోళ్ళ కొమురయ్య రాష్ట్ర కళాకారుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు ఎల్ల పోశెట్టి మరియు ఇతర జిల్లాల నుంచి గ్రామాల నుంచి సీనియర్ కళాకారులు వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ఈ నాటకాన్ని తిలకించారు పలువురు వక్తలు మాట్లాడుతూ కలకు జీవిస్తున్న కళాకారులందరికి సహాయ సహకారాలు అందించి భావితరాలకు ఈ కలలు అందించే బాధ్యత మనందరం తీసుకోవాలని కోరారు.



రామాయణ సన్నివేశంలో రావణుడు,సూర్పనక.

రావణాసురుని వేషధారణలో ఆర్టీసీ ఉద్యోగి సావనపల్లి శ్రీనివాస్

## లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు

- అభినందనలు తెలిపిన లక్ష్మీదేవిపల్లి మండల మాజీ ఎంపీపీ భూక్య సోనా



లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (ఏప్రిల్ 12): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలు ఆదివారం రోజు వెలువడినటువంటి ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మాజీ ఎంపీపీ భూక్య సోనా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతూ, మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటూ తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులందరికీ ఇంటర్ కేవలం ఒక దశ మాత్రమేనని, పరీక్షలు జీవితానికి అంతిమం కావని, ధైర్యంగా ఉండండి, ఉన్నత చదువులకు ప్రయత్నించండి విద్యార్థుల భవిష్యత్తు బంగారమవ్వాలని ఆకాంక్షించారు.

## డిగ్రీ కళాశాల మైదానంలో జెపీఎల్ సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి అందించిన

- శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసిమున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



జమ్మికుంట ఏప్రిల్ 12( ప్రజావాణి):జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట ప్రీమియం లీగ్ జె పి ఎల్ విజేతలకు మొదటి బహుమతి డి ఎల్ ఎస్ రెండవ బహుమతి11 టీమ్ లకు స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి బహుమతి అందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ జె పి ఎల్ నిర్వాహకులు క్రీడాకారులను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,జట్టు భావనను పెంపొందిస్తాయని తెలుపుతూ గెలుపు,ఓటములు సహజం ఏవైనా రెండు జట్లు తలపడినపుడు ఒకరు ఓడిపోవడం ఒకరు గెలవడం సహజం ఓడిపోయిన వారు మరోసారి గెలుపు కోసం ప్రయత్నించాలి ఆటను అటలాగే చూడాలి తప్ప వ్యక్తిగతంగా తీసుకోకూడదు అని తెలుపుతూ ప్రస్తుత యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ప్రస్తుత పరిస్థితులలో తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడల పట్ల శ్రద్ధ చూపించి ఏదో ఒక క్రీడా పై నైపుణ్యత సాధించాలని తమను కన్నా తల్లిదండ్రులపై గౌరవం చూపించాలని తెలుపుతూ ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ వెంకటేష్ సత్యం క్రీడాభిమానులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## శిథిలమవుతున్న పశువైద్యశాల.



మంథని. మన ప్రజావాణి. మంథని పట్టణంలోని పశు వైద్యశాల పైకప్పు ఎప్పుడు కూలి పోతుందోనని భయంతో డ్యూటీచే స్తున్నామని వెటర్నరీ అసిస్టెంట్ సల్మా బేగం అంటున్నారు వర్షాకాలం వస్తే చాలు చాలా భయమేస్తుందని ఆఫీసు లోపల ఉండాలంటే భయంగా ఉందని పైకప్పు బిచ్చలు బిచ్చగా ఊడి పడుతుందని అంటున్నారు ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అయినా ఎవరు పట్టించుకోవడం లేదని అంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువైద్యశాలను మళ్లీ వేరే భవనంలోకి మార్చాలని లేక దానినే మళ్లీ పగలగొట్టి కట్టాలని అంటున్నారు

## ప్రేమ వివాహంపై ఆగ్రహం: యువకుడి ఇంటిపై దాడి

చెన్నారావుపేట ఏప్రిల్ 12 (ప్రజావాణి):మండలంలోని జల్లి గ్రామంలో ప్రేమ వివాహం ఉద్రిక్తతకు దారితీసింది. ప్రేమించి పెళ్లి చేసుకున్నాడనే కోపంతో ఓ యువకుడి ఇంటిపై అమ్మాయి తరపు బంధువులు దాడిచేశారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన గందె అభిలాష్ అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. శనివారం (ఏప్రిల్ 11) అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు ఒంటి గంట ప్రాంతంలో అమ్మాయి తండ్రి, తల్లి తో పాటు మరి కొంతమంది ఇంటిపై దాడికి దిగారు.

వస్తువుల ధ్వంసం.. అన్నపై దాడి

దాడి సమయంలో ఇంట్లోని సామాన్లను చిందరవందరగా పడేసి, విలువైన వస్తువులను ధ్వంసం చేశారు. అడ్డువచ్చిన అభిలాష్ అన్న అన్వేష్‌పై నిందితులు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనతో బాధితులు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి హుటాహుటిన జల్లి గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేష్ రెడ్డి స్పష్టం చేశారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# పరీక్షలు అనేవి జీవితంలో ఒక భాగం మాత్రమే,జీవితం విలువైనది

- సూర్యాపేట జిల్లా విజయీభవ మానసిక వికాస నిపుణుల అధ్యక్షులు చారుగుండ్ల రాజశేఖర్.
- 5 లక్షల విద్యార్థులకి /2000 విద్యాసంస్థలకి ఉచితముగా లైఫ్ స్కిల్స్ మీద ఉచిత శిక్షణ ఇచ్చిన సాధకుడు ఒక టీవీ ఛానల్ సాధన కార్యక్రమం లో 4 ఎపిసోడ్స్ ఇచ్చిన ట్రైనర్
- తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ లో సరికొత్త రికార్డు.
- రాష్ట్ర స్థాయి అవార్డులతో రికార్డు.





**కోదాడ, ఏప్రిల్ 12/ ప్రజావాణి :**పరీక్షలు అనేవి జీవితంలో ఒక భాగం మాత్రమే అని, ఫలితాల కంటే జీవితం చాలా గొప్పదని విద్యార్థులు గుర్తించాలనివిజయీభవ మానసిక వికాసం సంస్థ నిర్వాహకులు చారుగుండ్ల రాజశేఖర్ అన్నారు. అయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

అతిగా ఆలోచించవద్దు:
ఫలితాల గురించి ఆందోళన చెందడం సహజమే, కానీ అది భయానికి లేదా ఒత్తిడికి దారి తీయకూడదు.

ప్రత్యామ్నాయ మార్గాలు
ఒకవేళ ఫలితం ఆశించినట్టు రాకపోయినా, జీవితంలో మరిన్ని అవకాశాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి.
పోలికలు వద్దు ఇతరులతో పోల్చుకుని కుంగిపోకుండా, సొంత సామర్థ్యంపై నమ్మకం ఉంచాలి.

తల్లిదండ్రులకు సూచనలు
పోల్చడం ఆపండి: మార్కులు, ర్యాంకుల విషయంలో పిల్లలను ఇతరులతో పోల్చి వారిని మానసిక ఒత్తిడికి గురి చేయవద్దు.
సున్నితంగా వ్యవహరించండి తక్కువ మార్కులు వచ్చినప్పుడు లేదా ఫెయిల్ అయినప్పుడు కూడా పిల్లలకు ధైర్యాన్ని చెప్పాలి. మళ్ళీ పరీక్షలు రాసి విజయం సాధించవచ్చనే ప్రేరణనివ్వాలి.
నమ్మకాన్ని ఇవ్వండి ఫలితాల కంటే పిల్లల మానసిక ఆరోగ్యం, వారిపై మీకుండే నమ్మకం ముఖ్యమని వారికి అర్థమయ్యేలా చెప్పాలి పరీక్షల ఫలితాల సాధన కన్నా మానవ సంబంధాలు, పిల్లల మీద నమ్మకం ఉంచడం మరియు వారికి అండగా నిలవడం చాలా ముఖ్యం అని అయన పేర్కొన్నారు

# ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ సారా తస్నీమ్







**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 12:**ఇంటర్మీడియట్ ఫలితాలలో మందమర్రి మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఆదివారం రోజున ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పీహెచ్ ఎస్ హెచ్ ఆర్ ఐ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు చక్కని ప్రదర్శన కనబరిచారు.ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం లో 92 %, మొదటి సంవత్సరం లో 81% తో పాస్ అయ్యారు.ఇంటర్ రెండవ సంవత్సరం లో ఎంపీసీ లో 983 మార్కుల తో ఎం.వైష్ణవి మొదటి స్థానం, 980 మార్కులతో వర్షిణి రెండవ స్థానం. బై పిసి లో టి. హర్షిణి 960 మార్కులతో మొదటి స్థానం, పి. హాసిని 952 మార్కులతో రెండవ స్థానం, సీఈసీ లో టి. సాయి నేహా 949 మార్కుల తో మెదటి స్థానం, బి. అక్షిత 936 మార్కుల తో..
మొదటి సంవత్సరం ఎంపీసీ లో మెదటి స్థానం లో 467 మార్కులు (రాష్ట్ర స్థాయి ర్యాంక్), ఈ. ప్రణయ్ 463 మార్కులతో రెండవ స్థానం లో, బైపిసి లో 434 మార్కుల తో బి. క్షేత్రాణి మొదటి స్థానం, కె. కార్తీక 430 మార్కులతో రెండవ స్థానం, సి ఈ సి లో కె.అభిరామ్ 463 మార్కుల తో మెదటి స్థానం, 425 మార్కులతో కె. శ్రీహరిని రెండవ స్థానం సాధించారు. మంచి మార్కులతో పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ మోడల్ స్కూల్, మందమర్రిని జిల్లా స్థాయిలో నిలిపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు













**రాయికల్ :ఏప్రిల్ 12 (ప్రజావాణి):**రాయికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 133 మంది విద్యార్థుల్లో 42 మంది ఉత్తీర్ణులై 32 శాతం ఫలితాలు నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో 100 మంది విద్యార్థుల్లో 53 మంది ఉత్తీర్ణులై 53 శాతం ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరంలో డి పవిత్ర 468 మార్కులు, ఏం. రాహిత్ 426,ఎం.అనూష మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సిహెచ్.అనూష 938,బి. లహరి 920,బి. నితీష్ 912, ఏ. లక్ష్మి 845 మార్కులు సాధించారు. అలాగే ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు లు కైవసం చేసుకున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 66 శాతం ఉత్తీర్ణత సాధించగా, వైభవి (ఎంపీసీ) 462, రిషిత కుమారి (బైపిసి)416, శాన్వి (సిఈసి) 451 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 75 శాతం ఉత్తీర్ణత సాధించగా రస్మిత (ఎంపీసీ) 979, దిల్షత్ (బైపిసి) 943, శ్రీనిధి 942 (సిఈసి) మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దరిపెల్లి యాదవ్, పూదరి నర్సయ్యలు మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదివి ఈ విజయాలు సాధించారని,ఉపాధ్యాయులు సమష్టిగా శ్రమించి పిల్లలను మెరుగ్గా తీర్చిదిద్దారని తెలిపారు. కళాశాలల గౌరవాన్ని పెంచిన విద్యార్థినులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# మేకల ఎల్లస్వామి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి

- బాధిత కుటుంబానికి భరోసా



**చెన్నారావుపేట ఏప్రిల్ 12 (ప్రజావాణి):** చెన్నారావుపేట గ్రామానికి చెందిన మేకల ఎల్లస్వామి భార్య ఆకస్మిక మరణం పట్ల స్థానిక సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం ఆమె కన్నుమూయగా, విషయం తెలుసుకున్న సర్పంచ్ ఆదివారం వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎల్లస్వామి కుటుంబంలో జరిగిన ఈ విషాదం దురదృష్టకరమని, ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరంగా, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చినా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార స్వామి, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, జునుతుల మహేందర్ రెడ్డి, కుండే కుమారస్వామి, కోలా విజయ్, ఎడ్ల రాజిరెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి మరియు చల్లా ధర్మారెడ్డి



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని మైలారం గ్రామా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూదిపాల అరుంధ - జోగిరెడ్డి గారి కూమారుడు చి"సందీప్ రెడ్డి - వర్షిత వివాహ వేడుకలో పాల్గొన్ని ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి . మరియు పరకాల మాజీ శాసనసభ్యులు శ్రీ చల్లా ధర్మారెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలోని పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ 12 ప్రజావాణి:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పలు శు భకార్యాల్లో పాల్గొని సందడి చేశారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన పార్టీ నాయకులు ములక సాంబయ్య కవి సోదరి కుమార్తె రాచర్ల చైత్రిణి - పృధ్వీరాజ్ ల వివాహం జరిగింది. ఈ వేడుకకు విచ్చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం, చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గ్రామ నాయకులు కొల్లూరు మల్లయ్య కుమార్తె రాజబోయిన అనుష - నాగేష్ దంపతుల కుమారుడు శాన్విక్ మొదటి పుట్టినరోజు వేడుకలో ఆయన పాల్గొన్నారు. చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్, నియోజకవర్గ స్థాయి నాయకులు, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ సొసైటీ చైర్మన్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, కో-ఆప్షన్ సభ్యులు, మండల ఉపాధ్యక్షులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన చిలుకూరు మండల విద్యార్థిని



**చిలుకూరు ఏప్రిల్12(ప్రజావాణి):** ఇంటర్మీడియట్ ఫలితాలలో చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన రావులపేంట రామారావు కుమార్తె రావులపేంట భవ్య ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో 470 మార్కులకు గాను 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినందుకు వారి తల్లిదండ్రులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం అభినందనలు తెలియచేశారు.

# వీఆర్ఏ వారసుల సమస్యల పరిష్కారం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి



**మన ప్రజావాణి ప్రతినిధి చిగురుమామిడి;**ఏళ్ల తరబడి కొనసాగుతున్న వీఆర్ఏ వారసుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని జిల్లా అధ్యక్షుడు బోయినీ వల్లభాయ్ పటేల్,సదానందం కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను కలిసి వినతి పత్రం సమర్పించారు.వీఆర్ఏలు సేవలందించిన కుటుంబాలకు న్యాయం చేయాలని, పదవీ విరమణ చేసిన లేదా మరణించిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ స్థాయిలో కీలక సేవలు అందించిన వీఆర్ఏల కుటుంబాలు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోయినీ వల్లభాయ్ పటేల్ మాట్లాడుతూ, వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం తక్షణమే ఉద్యోగాల కల్పనపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏ వారసుల సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు.వినతి పత్రంపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉందని తెలిపారు. అత్యంత త్వరలో నిర్ణయం తీసుకుని వీఆర్ఏ వారసులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

# కంచర్ల బిరప్ప నివాసంలో ఘనంగా ఎల్లమ్మ జమదగ్ని,మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం



**మోటకొండు ఏప్రిల్ 12 (మన ప్రజావాణి)** భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం,ముత్తిరెడ్డి గుడెం పరిధిలో కంచర్ల బిరప్ప కురుమ నివాసంలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ జమదగ్ని,శ్రీ శ్రీ శ్రీ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాంతం అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ పుణ్య కార్యక్రమంలో మరాటి మత్స్యగిరి,కంచర్ల రాములు, శ్రీశైలం దంపతులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్లన్న స్వామివారి కృప అందరిపై ఉండాలని కోరారు,అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

సోమవారం, ఏప్రిల్ 13, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# నంది అవార్డు అందుకున్న నటరాజ్



**రాయికల్:ఏప్రిల్ 12 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజుకు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారి ఆరవ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమములో నటరాజుకు వేటూరి సుందర్ రామ్మూర్తి సాహిత్య స్వర్ణ నంది అవార్డును ముఖ్య అతిథులు ప్రముఖ జబర్దస్త్ ఫేమ్ హాస్యనటులు చిట్టిబాబు, సినీ నిర్మాత విజయకుమార్, దైవాజ్ఞ శర్మ గారి చేతుల మీదుగా అందజేశారు.నటరాజ్ తన చిన్నతనం నుండే పాటలు పాడడంలో ఆరితేరి అనేక వేదికల పైన ప్రదర్శనలను ఇచ్చి అనేక అవార్డులు సొంతం చేసుకున్నాడు. ఇటీవలే ఇన్స్టాగ్రామ్ రీల్ లో చిరుతల రామాయణం లోని ఘనమైన ఈ గంగా నది దాటుట మనవశమా అనే పాట వైరల్ గా మారి అందరి ప్రశంసలు అందుకున్నాడు.అతని కళా ప్రతిభను గుర్తించి నంది అవార్డును అందజేశామని అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ తెలిపారు. నంది అవార్డును అందుకున్న నటరాజును గురువులు గంగాధరి అంజన్న గౌడ్, జుంబర్తి లక్ష్మణ్, జగిత్యాల జిల్లా సకల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అభి మరియు కవులు,కళాకారులు, గ్రామస్తులు నటరాజును అభినందించారు.ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు.

# ఘట్కేసర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**ఘట్కేసర్ ఏప్రిల్ 12 (ప్రజావాణి) :**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని బాలాజీ నగర్ గురుకుల్ గేటు వద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో ఆదివారం నాడు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ సభ్యులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా మజ్జిగ ధాత మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ అందించడం చాలా ఆనందంగా ఉందని, లైన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారా శ్రీనివాస్ గౌడ్, రేసు లక్ష్మారెడ్డి, హిమ బిందు, భోగ శ్రీలక్ష్మి, సార్ మురళి గౌడ్, సారా రాజు, బోగ హరినాథ్, ఎన్ నర్సింగ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బహదూర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**ఘట్కేసర్ ఏప్రిల్ 12 (ప్రజావాణి):**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని యమనంపెట్ ఎక్స్ రోడ్ వద్ద లాల్ బహదూర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ నిర్వహించడం జరిగింది. మజ్జిగ దాత హనుమంతు మాట్లాడుతూ ఈవారం లాల్ బహదూర్ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ అందజేయడం చాలా సంతోషం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు నగేష్ కుమార్ గుప్త, బండారు శ్రీనివాస్, మారం లక్ష్మారెడ్డి, తల్లం కోటేశ్వరరావు, కోవా యాదగిరి, కోవా రాము, దీకొండ రఘు, మేకల నరసింహారావు, భాస్కర్, ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో వీపనగండ్లకు చెందిన విద్యార్థి ఘన ప్రతిభ కనబడుచాడు

- జొల్లు నిఖిల్ అభినందించిన మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**ఆదివారం వెళ్ళడైన ఇంటర్ ఫలితాల్లో వీపనగండ్లకు చెందిన జోల్లు నిఖిల్ మంచివ ప్రతిభ కనబరిచాడు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు 468 మార్కులు సాధించడం విశేషం. వీపనగండ్ల గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ జొల్లు బిచ్చన్న-బుచ్చమ్మల కొడుకు జోళ్ళు రాముడు-దేవమ్మల కుమారుడైన జొల్లు గంగన్న-శ్యామల( ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు) ద్వితీయ పుత్రుడు నిఖిల్ రాష్ట్రస్థాయిలో వీపనగండ్లకు ఓ గుర్తింపు తెచ్చాడు. మొదటి అబ్బాయి అఖిల్ సైతం అద్భుతంగా రాణిస్తున్నాడు. గాంధీ మెడికల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం మెడిసిన్ చదువు తున్నారు.ఇలా వీరి కుటుంబంలో చదువుల తల్లి నాట్య మాడినట్లు కనిపిస్తుంది. ఒక చిన్న అభినందన విద్యార్థిని ఎంతో దూరం తీసుకెళు తుంది. అందుకే ఇంకా మరింత ప్రతిభ చాటాలని ఆశిద్దాం.. నిఖిల్ ను అందరంఅభినందిద్దామని ఆశిస్తూ మీ శ్రేయోభిలాషి... వంగూరు నరసింహా రెడ్డి.

# దుగ్గొండి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినుల ప్రభంజనం

**చెన్నారావుపేట ఏప్రిల్ 12 (ప్రజావాణి) :**విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చెన్నారావుపేట మండల కేంద్రంలోని దుగ్గొండి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. ముఖ్యంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి కళాశాల పేరును నిలబెట్టారు.ద్వితీయ సంవత్సరంలో జె. రాజేశ్వరి 1000 మార్కులకు గాను 965 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లోనూ విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఎంపీసీ విభాగం 94 శాతం ఉత్తీర్ణత. ఇందులో ఆర్. ఐశ్వర్య 470కి గాను 459 మార్కులు సాధించింది. బైపిసి విభాగం 92 శాతం ఉత్తీర్ణత. ఇందులో ఎం.తేజస్విని 440కి గాను 418 మార్కులు పొందింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. జయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థినుల కష్టానికి, ఉపాధ్యాయుల కృషి తోడవడంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# మహాత్మా జ్యోతిరావు ఫూలే 199వ జయంతి సందర్భంగా ఘన నివాళులు




**ఘట్కేసర్ ఏప్రిల్ 12 (ప్రజావాణి):**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రబుద్ధ భారత్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్య పూలమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళం సభ్యులు బాబాసాహెబ్ అంబేద్కర్కి గౌరవ వందనం సమర్పించారు. వారి క్రమశిక్షణ, అంకితభావం అంబేద్కర్ ఆశయాల కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామనే సంకల్పాన్ని ప్రతిబింబించింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సమతా సైనిక్ దళం తెలంగాణ రాష్ట్ర నిర్వాహకుడు డా. మహేంద్ర జాదవ్ మాట్లాడుతూ, సమతా సైనిక్ దళం అనేది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సుమారు తొంభై తొమ్మిది సంవత్సరాల క్రితం స్థాపించిన పోరాట సంస్థ అని తెలిపారు. అణగారిన వర్గాలు తమ హక్కుల కోసం సంఘటితం కావాలని, స్వాభిమానంతో నిలబడాలని ఈ సంస్థ ఏర్పడిందన్నారు. అంబేద్కర్ ఉద్యమాలకు బలంగా నిలిచి సమానత్వం కోసం క్రమశిక్షణతో పోరాడిన దళం ఇదేనని పేర్కొన్నారు. నేటికీ ఈ దళం అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఘట్‌కేసర్ అధ్యక్షుడు మేకల దాస్, కె నర్సింగ్ రావు, కె సత్యం, బండారి రాందాస్, బాలాజీ, మేకల నర్సింగ్ రావు, మీసాల రాజేష్ కుమార్, ఏ. క్రాంతి కుమార్, రోహన్ బోధి కదమ్, శుభమ్ కాంబ్లే, విద్యవర్ధన్ వాఘమారే, తక్షశిల కదం, గౌతమ్ థోరట్, బాలాజీ సోనకంబ్లే, భీమా మోడ్కే, సి ఆనంద్, ప్రొఫెసర్ సోన్‌కాంబ్లే, విట్టల్ దుర్గే, చంద్రకాంత్ దుర్గే, ఆకాష్ గైక్వాడ్, కె దినేష్ కుమార్, కె సుశాంత్, జె అజయ్, కె శుభం, ఎస్ కృష్ణం రాజు, జి మహేష్, సి నిఖిల్, సి ఉపేందర్, ఇ విష్ణు, జి ప్రవీణ్, జె అఖిల్, డి. శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థల పరిశీలన

- రైతులకు యంత్రాల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్







**మన ప్రజావాణి ప్రతినిధి, చిగురుమామిడి;**కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థలాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రభుత్వం అధునాతన సౌకర్యాలతో 4 ఎకరాల విస్తీర్ణంలో 1 నుంచి 12వ తరగతి వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఆయన స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే ప్రైమరీ, హైస్కూల్, జూనియర్ కాలేజీ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం చిగురుమామిడి రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 (ఎస్ఎంఏఎం) కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను పంపిణీ చేశారు. మొత్తం 24 మంది రైతులకు రూ.40.80 లక్షల విలువైన అధునాతన వ్యవసాయ పనిముట్లు అందజేశారు. ఇందులో 15 రోటావేటర్లు, బెయిలర్లు, పవర్ స్ప్రేయర్లు తదితర యంత్రాలు ఉన్నాయి.తరువాత లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ తరఫున చాలా సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వంలో పనిముట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకా అవసరం ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడ్డి మోపులు కట్టే బేయిలర్లకు ఎక్కువ డిమాండ్ ఉందని, అవసరాల మేరకు వాడుకోవాలని చెప్పారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఎక్కడా ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ 5 ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులు సాగు చేయాలని సూచించారు. చిన్న గ్రామాల్లో 50 ఎకరాలు, పెద్ద గ్రామాల్లో 100 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుతో ప్రకృతి ఇబ్బందులు, కోతుల సమస్యలు ఉండవని చెప్పారు.సాగు నీటి కాలువల పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవల గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై సమావేశం జరిగిందని తెలిపారు. త్వరలోనే కాలువల పనులు పూర్తి చేసి పెండింగ్ చెల్లింపులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. కాలువల కోసం భూమి ఇవ్వాలని రైతులను కోరారు. చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం 4 ఎకరాల స్థలం పరిశీలించామని, కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం చేయకుండా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రవీందర్, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, మాజీ డీసీసీ అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, చీల లక్ష్మారెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతలతో తగ్గుతున్న శారీరక చురుకుదనం.. పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి..



కాలమాన మార్పుల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఈ అధిక ఉష్ణోగ్రతలు భవిష్యత్తులో మనిషి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ది లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, 2050 నాటికి పెరుగుతున్న వేడి కారణంగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది శారీరక చురుకుదనం కోల్పోయే ప్రమాదం ఉందని వెల్లడైంది. ఈ అధ్యయనం అంచనా ప్రకారం అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రతి సంవత్సరం అదనంగా సుమారు 7 లక్షల ముందస్తు మరణాలు సంభవించే అవకాశం ఉంది. అలాగే ఉత్పాదకతలో సుమారు 3.68 బిలియన్ డాలర్ల నష్టం కలగవచ్చని పేర్కొంది. ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) నిర్దేశించిన శారీరక చురుకుదనాన్ని 2030 నాటికి 15 శాతం పెంచాలన్న లక్ష్యానికి ఇది పెద్ద అడ్డంకిగా మారవచ్చని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.వ్యాయామం చేయట్లేదు..

ప్రస్తుతం కూడా శారీరక చురుకుదనం లోపం ఒక ప్రధాన ప్రపంచ ఆరోగ్య సమస్యగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రతి ముగ్గురిలో ఒకరు వారానికి అవసరమైన వ్యాయామ ప్రమాణాలను చేరుకోలేకపోతున్నారు. ఔనూ సూచనల ప్రకారం 18-64 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు వారానికి కనీసం 150 నిమిషాల మోస్తరు వ్యాయామం లేదా 75 నిమిషాల తీవ్రమైన వ్యాయామం చేయాలి. అలాగే వారానికి కనీసం రెండు రోజులు కండరాల బలపరిచే వ్యాయామాలు చేయాలని సూచిస్తోంది. 2000 నుంచి 2022 వరకు 156 దేశాల డేటాను విశ్లేషించిన ఈ అధ్యయనం, 2050 వరకు ఉష్ణోగ్రతల ప్రభావాన్ని అంచనా వేసింది. దీని ప్రకారం, సగటు ఉష్ణోగ్రత 27.8 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉన్న ప్రతి అదనపు నెలకు ప్రపంచవ్యాప్తంగా శారీరక చురుకుదనం లోపం 1.5 శాతం పెరగనుంది. తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో ఇది 1.85 శాతం వరకు పెరగవచ్చని అంచనా.

7 లక్షల వరకు మరణాలు సంభవించే ప్రమాదం..

2050 నాటికి ఈ పరిస్థితులు 4.7 లక్షల నుంచి 7 లక్షల వరకు అదనపు మరణాలకు దారి తీసే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉష్ణమండల ప్రాంతాల్లో ఇది మరింత ప్రభావం చూపవచ్చని హెచ్చరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా పలు చర్యలను కూడా పరిశోధకులు సూచించారు. వ్యాయామ మార్గదర్శకాల్లో వేడి ప్రమాదాలపై అవగాహన కల్పించడం, నీడ కలిగిన నడక మార్గాలను అభివృద్ధి చేయడం, ప్రమాదంలో ఉన్న వర్గాల కోసం చల్లని వ్యాయామ సదుపాయాలను అందుబాటులోకి తేవడం, ఉద్యోగ స్థలాల్లో వేడి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడం వంటి చర్యలు అవసరమని పేర్కొన్నారు. శారీరక చురుకుదనం లోపాన్ని కేవలం జీవనశైలి ఎంపికగా కాకుండా, వాతావరణ మార్పులతో సంబంధం ఉన్న ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా చూడాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో హృదయ సంబంధిత వ్యాధులు, మెటబాలిక్ సమస్యలు పెరగడంతోపాటు ఆర్థిక నష్టాలు కూడా పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# కృనాల్ పాండ్యా విసిరేసే బంతులను ముంబై బ్యాటర్లు ఎలా ఫేస్ చేస్తారో



ఐపీఎల్ 2026లో భాగంగా నేడు డబుల్ హెడ్డర్స్ జరుగనున్నాయి. ఈ మధ్యాహ్నం 3:30 గంటలకు లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడబోతోంది గుజరాత్ టైటాన్స్. లక్నోలోని అటల్ బిహారీ వాజ్ పేయి ఏక్నాస్టేడియం దీనికి వేదిక. మరో మ్యాచ్ ముంబై ఇండియన్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగనుంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు జరిగే ఈ గేమ్ కు వాంఖెడే స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది.

కేరీర్ చివరి దశలో ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల మధ్య పోటీగా దీన్ని చూడొచ్చు. వాళ్లే ఈ మ్యాచ్‌కు ప్రత్యేకం.. ప్రధాన ఆకర్షణ కూడా. ఐపీఎల్ లో ఇప్పటికే ఈ దిగ్గజ ఆటగాళ్లు అద్భుతంగా ఆడుతున్నారు. తమ తమ జట్లకు మూలస్తంభాల్లా నిలిచారు. ఈ రెండు జట్లు కూడా రాజస్థాన్ రాయల్స్‌తో ఓడాయి. విజయం కోసం ఆతృతగా ఎదురు చూస్తోన్నాయి. హోమ్ పిచ్ కావడం ముంబై ఇండియన్స్ కు కలిసి వచ్చే అంశం. కృనాల్ పాండ్యా మరో అట్రాక్షన్ గా నిలువనున్నాడు. స్పిన్నరే అయినా బంతులను బుల్లెట్లలా సంధిస్తోన్నాడీ మధ్య. బౌన్సర్లు వేస్తోన్నాడు. అతన్ని ఎలా ఎదుర్కొంటారనేది ఈ సాయంత్రం తేలుతుంది.

ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ఐపీఎల్‌లో ఇప్పటివరకు మొత్తం 34 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ముంబై 19 మ్యాచ్‌లు గెలిచింది. 15 మ్యాచ్‌లలో ఓడింది. విజయాల్లో పెద్ద తేడా లేదు. ప్రతీసారీ హోరాహోరీగా తలపడ్డాయి. స్టేడియంలో పరుగుల వరద పారించాయి. ఈ సాయంత్రం జరిగే మ్యాచ్ కూడా ఇదే రేంజ్ లో ఉండొచ్చని సగటు అభిమాని ఆశిస్తోన్నాడు. మొదట ఎవరు బ్యాటింగ్ చేసినా 200 ప్లస్ స్కోర్ ఉండొచ్చు.

పిచ్ రిపోర్ట్..ముంబై వాంఖడే స్టేడియం పిచ్ భారీ స్కోర్లకు అనువుగా ఉంటుంది. బ్యాటింగ్‌కు పూర్తిగా అనుకూలంగా ఉండే ఈ పిచ్ పై పరుగుల వరద పారడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ పిచ్ పై పడే బంతి.. పేస్, బౌన్స్ ను అద్భుతంగా క్యారీ చేస్తుంది. బ్యాటర్లు ప్రారంభం నుంచే స్వేచ్ఛగా షాట్లు ఆడగలరు. ఇది ఐపీఎల్ లో అత్యంత బ్యాటింగ్ ఫ్రెండ్లీ పిచ్ లల్లో ఒకటి.ముంబై ఇండియన్స్ తుదిజట్టులో- రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా ఆడే అవకాశం ఉంది.

# వైభవ్ సూర్యవంశీ సంపాదన, ఆస్తుల విలువ ఎంతో తెలుసా..

వైభవ్ సూర్యవంశీ. ఇప్పుడు ఈ పేరు ఓ సంచలనం. ఐపీఎల్ వైభవ్ సూర్య వంశీ పేరు కాదు.. ఒక బ్రాండ్. అతి పిన్న వయసులో దిగ్గజాలైన బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. బౌలర్ ఎవరైనా సరే.. బంతిని బౌండరీకి తరలించటమే అతని లక్ష్యం. యావత్ క్రికెట్ ఫ్యాన్స్ ప్రశంసలతో ముంచెత్తున్నారు. ప్రత్యర్థి టీంలకు చెమటలు పట్టిస్తున్న వైభవ్ సూర్య వంశీ ఆదాయ లెక్కలు అంతే సంచలనం. ఈ యువ కెరటం సంపాదన లెక్కలు మరీ ఆసక్తి కరం.వైభవ్ సూర్యవంశీ. గత ఏడాది ఐపీఎల్ తో ఆరంగేట్రం చేసి.. ప్రస్తుత సీజన్ లో సంచలనంగా ఎదిగాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ కోసం యావత్ క్రికెట్ ఫ్యాన్స్ వేచి చూస్తున్నారు. వణికించే బౌలర్లకు సైతం చుక్కలు చూపిస్తున్నాడు. 15 ఏళ్ల వయసులో ఐపీఎల్ క్రికెట్ లో సంచలనాలు నమోదు చేస్తున్న ఈ కుర్రాడి సంపాదన పైన చర్చ



జరుగుతోంది. వచ్చే ఐపీఎల్ ఆక్షనలో వైభవ్ కోసం ఫ్రాంచైజీలు ఎంత పెట్టటానికైనా సిద్ధపడటం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఆర్సీబీ, ముంబాయి ఇండియన్స్ వైభవ్ కోసం పోటీలో ఉన్నట్లు ఇప్పటికే ప్రచారం సాగుతోంది. అయితే, అసలు రాజస్థాన్ వైభవ్ ను వదులుకుంటుందా అనేది సందేహమే. ఎక్కడా గర్వం లేకుండా పూర్తిగా పరిణితి సాధించిన తరహాలో వైభవ్ ఆటతీరు అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఇక, వైభవ్ ఆదాయం పైన ఆసక్తి కర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి.ఐపీఎల్ 2026 వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్ సూర్యవంశీని రూ.1.10 కోట్లకు సొంతం చేసుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చిన్న వయస్కుడైన ఆటగాడిగా రికార్డు సృష్టించిన వైభవ్ ఒక్కో మ్యాచ్‌కు రూ. 15 లక్షలకు పైగా ఆదాయం వస్తోంది. లీగ్ దశలోని 14 మ్యాచ్‌లకు వైభవ్ సూర్యవంశీ చేసుకున్న ఒప్పందం మేరకు ఒక్కో మ్యాచ్‌కు సుమారు రూ. 7.85 లక్షల ఆదాయం సమకూరుతుంది. కాగా.. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. ఆడే ప్రతి మ్యాచ్‌కు అదనంగా రూ. 7.50 లక్షల మ్యాచ్ ఫీజు లభిస్తుంది. ఈ రెండు రకాల ఆదాయం కలిపితే, వైభవ్ ఒక్కో మ్యాచ్‌కు సుమారు రూ. 15.35 లక్షలు సంపాదిస్తున్నాడు. అదే విధంగా వీటితో సంబంధం లేకుండా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పట్టాడు.

# మ్యాచ్ గెలిచినా.. ఆనందం లేకపాయె

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్ ఎట్టకేలకు ఫామ్‌ను అందిపుచ్చుకున్నాడు. సెంచరీతో ట్రాక్ ఎక్కాడు. బౌలర్లపై తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. అతను ఫామ్ లోకి రావడం అభిమానులను ఊపిరి పీల్చుకునేలా చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో శనివారం జరిగిన మ్యాచ్‌లో అనూహ్యంగా పుంజుకున్న ఈ ఓపెనర్ అద్భుతమైన శతకంతో తన సత్తా చాటాడు. జట్టు భారీ స్కోరు సాధించడంలో, ఘన విజయాన్ని అందుకోవడంలో కీలక పాత్ర పోషించాడు.ఈ ఆనందం చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కు దక్కలేదు. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన కారణంగా అతనిపై భారీ ఫైన్ పడింది. ఈ సీజన్ లో కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన కేప్టెన్ల జాబితాలో అతను మూడోవాడు. మ్యాచ్ సందర్భంగా చెన్నై సూపర్ కింగ్స్ స్లో ఓవర్-రేట్‌ను కొనసాగించినందుకు గైక్వాడ్‌పై జరిమానా



పడింది.ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం ఇది జట్టుకు తొలి తప్పు కావడంతో అతడిపై 12 లక్షల రూపాయల జరిమానా విధించింది బీసీసీఐ. ఈ సీజన్ లో ఇప్పటికే శ్రేయాస్ అయ్యర్ రెండు సార్లు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించాడు. మార్చి 31న న్యూ చండీగఢ్‌లో పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్-రేట్ కారణంగా అతడు సీజన్‌లో మొదటిసారి జరిమానాకు గురయ్యాడు.

ఈ నెల 2న చెన్నైతో జరిగిన తదుపరి మ్యాచ్‌లోనే అయ్యర్ మళ్లీ నియమావళిని ఉల్లంఘించాడు. ఇది రెండో నేరం కావడంతో అతను 24 లక్షల రూపాయలను జరిమానాగా చెల్లించాల్సి వచ్చింది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఏప్రిల్ 8న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్-రేట్ కారణంగా ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించాడు.మరోవైపు, బీసీసీఐ ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ నితీష్ రాణాకూ జరిమానా విధించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అంపైర్‌తో వాగ్వాదానికి దిగినందుకు ఈ చర్య తీసుకున్నారు. 19వ ఓవర్‌లో ట్రిస్టన్ స్టబ్స్ గ్లోవ్స్ మార్చుకోవడానికి మ్యాచ్ అధికారి అనుమతించకపోవడం దీనికి కారణమైంది. స్టబ్స్ అవుట్ అయ్యాడు. దీంతో నితీష్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు.రాణాకు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని లెవెల్ 1 ఉల్లంఘన కింద మ్యాచ్ ఫీజులో విధించారు.

# ట్రాక్ ఎక్కేశాడు- కాచుకోండి ఇక



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్ ఎట్టకేలకు ఫామ్‌ను అందిపుచ్చుకున్నాడు. సెంచరీతో ట్రాక్ ఎక్కాడు. బౌలర్లపై తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. అతను ఫామ్ లోకి రావడం అభిమానులను ఊపిరి పీల్చుకునేలా చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో శనివారం జరిగిన మ్యాచ్‌లో అనూహ్యంగా పుంజుకున్న ఈ ఓపెనర్ అద్భుతమైన శతకంతో తన సత్తా చాటాడు. జట్టు భారీ స్కోరు సాధించడంలో, ఘన విజయాన్ని అందుకోవడంలో కీలక పాత్ర పోషించాడు.సెంచరీ కోసం సంజు శాంసన్ తీసుకున్న బంతులు 52 మాత్రమే. అతని ఇన్నింగ్స్‌లో ఏకంగా బుల్లెట్ల వంటి 14 బౌండరీలు, మూడు భారీ సిక్సర్లు ఉన్నాయి. గత మూడు మ్యాచ్‌లలో వరుసగా 6, 7, 9 పరుగులకే పరిమితమైన అతను ఈ మ్యాచ్‌తో ఒక్కసారిగా గేర్ మార్చాడు. అద్భుతంగా పుంజుకున్నాడు. ఈ శతకం అతని ఐపీఎల్ కెరీర్‌లో నాలుగోది కాగా, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున సాధించిన మొదటి శతకం ఇదే కావడం విశేషం.ఈ సెంచరీ ఇన్నింగ్స్‌లో శాంసన్ మరో మైలురాయిని కూడా అందుకున్నాడు. తన టీ20 కెరీర్‌లో మొత్తం 400 సిక్సర్లను బాదాడు. 52 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉన్నప్పుడు పథుమ్ నిశ్శంక అతని క్యాచ్‌ను జారవిడిచాడు. దీంతో అనేక రికార్డులను తిరగరాశాడు. 2021లో ఐపీఎల్ లో చివరిసారిగా సెంచరీ చేశాడు సంజు. ఆ తర్వాత మళ్లీ శతకం ముఖం చూడటం ఇదే. ఈ ఐపీఎల్ సీజన్‌లో నమోదైన మొదటి శతకమూ ఇదే.

ఈ మ్యాచ్ లో శాంసన్ ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడి 56 బంతుల్లో 115 పరుగులు సాధించాడు. ఫలితంగా సీఎస్‌కే 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ శతకం సంజూ ఐపీఎల్ కెరీర్‌లోకెల్లా అత్యంత వేగవంతమైనది. 2019లో 55 బంతుల్లో సెంచరీ సాధించిన శాంసన్.. ఈసారి 52 బంతుల్లోనే ఈ ఘనత సాధించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో తన పాత రికార్డును తానే బద్దలు కొట్టాడు.ఐపీఎల్‌కు ముందు జరిగిన టీ20 ప్రపంచ కప్ 2026లో సంజూ శాంసన్ కనబరిచిన ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.

# లక్నో గడ్డపై దంచేసిన గిల్, బట్లర్.. గుజరాత్‌కు రెండో విజయం..

పంతొమ్మిదో సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ వరసగా రెండో విజయం సాధించింది. ఓపెనర్ సాయి సుదర్శన్(15) త్వరగా ఔటైనా శుభ్‌మన్ గిల్(56) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను సులువుగా ఎదుర్కొన్న జోస్ బట్లర్(60), గిల్ గుజరాత్‌ను గెలుపు దిశగా నడిపారు. రెండో వికెట్‌కు అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయం వెంటవెంటనే ఔటైనా.. వాషింగ్టన్ సుందర్(21 నాటౌట్) లాంఛనం పూర్తి చేశాడు. ఏడు వికెట్లతో గెలుపొందిన గుజరాత్ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.సొంత మైదానంలో పంజా విసరాలనుకున్న లక్నో సూపర్ జెయింట్స్(నా+)కు భారీ షాకిచ్చింది గుజరాత్ టైటాన్స్. తొలుత ప్రసిధ్ కృష్ణ() సంచలన స్పెల్‌తో లక్నోను 164కే కట్టడి చేసిన గుజరాత్ మోస్తరు లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. ఓపెనర్ సాయి సుదర్శన్(15) విఫలమైనా శుభ్‌మన్ గిల్(56) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. లక్నో బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని గిల్.. జోస్ బట్లర్(60) స్కోర్ బోర్డును ఉరికించారు. గిల్ కళాత్మక షాట్లతో అలరించగా.. బట్లర్ స్కూప్, రివర్స్ స్వీప్



షాట్లతో చెలరేగాడు.రెండో వికెట్‌కు 84 పరుగులు జోడించిన గిల్‌ను ప్రిన్స్ యాదవ్ వెనక్కి పంపాడు. కాసేపటికే షమీ ఓవర్లో బట్లర్ సిక్సర్‌కు యత్నించి బౌండరీ వద్ద మర్క్‌రమ్ స్టన్నింగ్ క్యాచ్ పట్టగా వెనుదిరిగాడు. వెంట వెంటనే రెండు వికెట్లు పడినా.. వాషింగ్టన్ సుందర్(21 నాటౌట్)తో కలిసి రాహుల్ తెవాటియా(10 నాటౌట్)లు ఒత్తిడికి లోనవ్వలేదు. ప్రిన్స్ ఓవర్లో 4, 6 బాదిన సుందర్ లాంఛనం పూర్తి చేశాడు. దాంతో.. వరసగా సన్‌రైజర్స్, కోల్‌కతాపై గెలుపొందిన లక్నోకు ఓటమి తప్పలేదు.ప్రసిధ్ దెబ్బకు విలవిలపంతొమ్మిదో సీజన్‌లో హ్యాట్రిక్ కొట్టాలనుకున్న లక్నో సూపర్ జెయింట్స్ మోస్తర్ స్కోర్‌కే పరిమితమైంది. సొంత మైదానంలో చెలరేగిపోవాలనుకున్న లక్నో జట్టుకు గుజరాత్ టైటన్స్ పేసర్ ప్రసిధ్ కృష్ణ(4-28) షాకిచ్చాడు. పవర్ ప్లేలోనే కగిసో రబడ(1-54), ప్రసిధ్ ధాటికి రెండు వికెట్లు కోల్పోయిన లక్నో ఏ దశలోనూ పుంజుకోలేదు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన గుజరాత్ పేసర్లు లక్నో హిట్టర్లకు బ్యాట్ ఝులిపించే అవకాశమివ్వలేదు.ప్రసిధ్ ధాటికి 69కే మూడు వికెట్లు పడిన వేళ పవర్ హిట్టర్ ఆయుశ్ బదొని(9), నికోలస్ పూరన్(19)లు లక్నోను ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, ఈ ఇద్దరి సైతం వెనక్కి పంపిన ప్రసిధ్ స్కోర్ వేగానికి బ్రేకులు వేశాడు. కుర్రాళ్లు అబ్దుల్ సమద్(18), ముకుల్ చౌదరీ(18) మెరవగా.. ఆఖర్లో ఇంప్యాక్ట్ సబ్ జార్జ్ లిండే(16)ధనాధన్ ఆడడంతో చేయగలిగింది.

# టాస్ గెలిచిన ముంబై.. దిగ్గజాల పోరులో గెలుపు ఎవరిది..



పంతొమ్మిదో సీజన్‌లో మరో బిగ్ మ్యాచ్‌కు వేళైంది. భారత దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు అమీతుమీకి సిద్ధమయ్యారు. డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌ను ఢీ కొడుతోంది.ఐపీఎల్ ఆరంభం నుంచి ఈ స్టేడియంలో ఆర్సీబీపై ఆధిపత్యం చెలాయిస్తున్న ముంబై ఇప్పుడు కూడా విజయంపై కన్నేసింది. భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశమున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హార్దిక్ పాండ్యా బౌలింగ్ తీసుకున్నాడు.

ముంబై తుది జట్టు : రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్(వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), నమన్ ధిర్, మిచెల్ శాంట్నర్, శార్దూల్ ఠాకూర్, బౌల్ట్, మయాంక్ మార్కండే, బుమ్రా.ఇంప్యాక్ట్ సబ్స్ -- షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, కార్బిన్ బాస్చ్, అశ్వనీ కుమార్, రఘు శర్మ, రజ్ బవా.

ఆర్సీబీ తుది జట్టు : ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పటిదార్(కెప్టెన్), టిమ్ డేవిడ్, జితేశ్ శర్మ(వికెట్ కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్, జాకబ్ డఫ్ఫీ, సుయాశ్ శర్మ.ఇంప్యాక్ట్ సబ్స్ -- రసిక్ దార్ సలాం, వెంకటేశ్ అయ్యర్, జాకబ్ బెథెల్, స్వప్నిల్ సింగ్, మంగేశ్ యాదవ్.

# లక్నోను పడగొట్టిన ప్రసిధ్.. గుజరాత్‌ను ఊరిస్తున్న లక్ష్యం..



సొంత మైదానంలో దుమ్మురేపాలనుకున్న లక్నో సూపర్ జెయింట్స్ అనూహ్యంగా తడబడింది. గుజరాత్ టైటాన్స్ పేసర్ ప్రసిద్ కృష్ణ(4-28), నిప్పులు చెరగడంతో లక్నో బ్యాటర్లు చేతులెత్తారు. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్(30), కెప్టెన్ రిషభ్ పంత్(18), గత మ్యాచ్ హీరో ముకుల్ చౌదరీ(18)లు రాణించడంతో లక్నో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది.పంతొమ్మిదో సీజన్‌లో హ్యాట్రిక్ కొట్టాలనుకున్న లక్నో సూపర్ జెయింట్స్ మోస్తర్ స్కోర్‌కే పరిమితమైంది. సొంత మైదానంలో చెలరేగిపోవాలనుకున్న లక్నో జట్టుకు గుజరాత్ టైటన్స్ పేసర్ ప్రసిధ్ కృష్ణ(4-28) షాకిచ్చాడు. పవర్ ప్లేలోనే కగిసో రబడ(1-54), ప్రసిధ్ ధాటికి రెండు వికెట్లు కోల్పోయిన లక్నో ఏ దశలోనూ పుంజుకోలేదు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన గుజరాత్ పేసర్లు లక్నో హిట్టర్లకు బ్యాట్ ఝులిపించే అవకాశమివ్వలేదు.ప్రసిధ్ ధాటికి 69కే మూడు వికెట్లు పడిన వేళ పవర్ హిట్టర్ ఆయుశ్ బదొని(9), నికోలస్ పూరన్(19)లు లక్నోను ఆదుకునే ప్రయత్నం చేశారు.

# ఆఖరి మెట్టుపై తడబడినా.. రజతంతో చరిత్ర సృష్టించిన ఆయుశ్



బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి ఆఖరి మెట్టుపై తడబడ్డాడు. అదిరే ఆటతో ఫైనల్ చేరిన ఆయుష్ స్వర్ణానికి బదులు రజతంతోనే సరిపెట్టుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ టైటిల్ పోరులో భారత కుర్రాడి జైత్రయాత్రకు చైనా ఆటగాడు షీ యూ కీ చెక్ పెట్టాడు. మ్యాచ్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన షీ వరస సెట్లలో జోరు చూపించి విజేతగా నిలిచాడు.చైనా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో ఆయుష్ శెట్టి సిల్వర్ మెడల్ సాధించాడు. సెమీస్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఈ కుర్రాడు ఫైనల్లో మాత్రం తేలిపోయాడు. వరస సెట్లలో షీ యూ కీ(చైనా) జోరు ముందు తలవంచిన ఆయుశ్ మ్యాచ్‌ను అప్పగించేశాడు.

తొలి సెట్‌ను 8-21తో కోల్పోయిన భారత షట్లర్ రెండో సెట్‌లోనూ పుంజుకోలేదు. 21-10తో గెలుపొందిన షీ పసిడి పతకాన్ని ఎగరేసుకుపోయాడు. 61 ఏళ్ల తర్వాత ఈ లీగ్‌లో పురుషుల సింగిల్స్ ఫైనల్ ఆడిన తొలి భారతీయుడిగా రానున్నాడు

# కోల్‌కతాకు గుడ్‌న్యూస్.. యార్కర్ కింగ్ వచ్చేస్తున్నాడు..



పంతొమ్మిదో సీజన్‌లో పరాజయా పరంపర కొనసాగిస్తున్న కోల్‌కతా నైట్ రైడర్స్ గుడ్‌న్యూస్. బోణీ కోసం నిరీక్షిస్తున్న కోల్‌కతాను గెలుపు తోవ తొక్కించేందుకు మథీశ పథిరనసిద్ధమవుతున్నాడు. పొట్టి ప్రపంచకప్ గాయం నుంచి కోలుకున్న పథిరన శ్రీలంక బోర్డు కొత్తగా ప్రవేశపెట్టిన ఫిట్‌నెస్ పరీక్షలో పాసయ్యాడు. తద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అందుకున్న ఈ యార్కర్ కింగ్ త్వరలోనే కేకేఆర్ స్క్వాడ్‌లో కలువనున్నాడు.మాజీ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలింగ్ కష్టాలు తీరనున్నాయి. ప్రధాన పేసర్లు హర్షిత్ రానా, ఆకాశ్ దీప్‌లు దూరమవ్వడంతో భారీ స్కోర్లు సర్పించుకుంటున్న ఆ జట్టు రాత మార్చేందుకు పథిరన వస్తున్నాడు. ఫిట్‌నెస్ పరీక్షలో గట్టెక్కిన ఈ యువ పేసర్ ఒకటి రెండు రోజుల్లో కోల్‌కతా స్క్వాడ్‌లో చేరునున్నాడు. ఏప్రిల్ 14న చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌కు పథిరన అందుబాటులో ఉండే అవకాశముంది. గత సీజన్ వరకూ చెన్నైకి ఆడిన పథిరన ఈసారి ఆ జట్టుతో ప్రత్యర్థిగా తలపడనున్నాడు.మూడింటా ఓటమి

పంతొమ్మిదో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను దురదృష్టం వెంటాడుతోంది. ఇప్పటిరకూ ఆడిన నాలుగు మ్యాచుల్లో ఒకటి రద్దవ్వగా.. మూడింటా ఓటమిపాలైన కేకేఆర్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. ప్లే ఆఫ్స్ రేసుకు గట్టి పోటీ నెలకొన్న ఈ పరిస్థితుల్లో ఇకపై ప్రతి మ్యాచ్‌ను భారీ తేడాతో.. మంచి రన్‌రేటుతో గెలిస్తేనే అజింక్యా రహానే బృందం ముందంజ వేసే అవకాశముంది.

# నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే అసత్య ప్రచారం : మంగ్లీ

సినీ గాయని మంగ్లీ చుట్టూ ముసురుకున్న ఆర్థిక వివాదం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. మైక్రో ఫైనాన్స్ పేరుతో పది కోట్ల రూపాయల మేర మోసం చేశారంటూ న్యాయవాది సుబ్బారావు చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. కేవలం తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఉద్దేశపూర్వకంగా ఈ అసత్య ప్రచారానికి తెరలేపారని మంగ్లీ మండిపడ్డారు. లాయర్ సుబ్బారావు తనపై ఫిర్యాదు చేయడానికి ముందే, తానే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేశానని ఆమె వెల్లడించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నోట్ల కట్టల దృశ్యాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఆ డబ్బు తనది కాదని ఆమె స్పష్టం చేశారు.

ఒక మహిళగా, కళాకారిణిగా సమాజంలో తనకున్న గుర్తింపును హననం చేసేలా జరుగుతున్న ఈ కుట్రపై చట్టపరంగా పోరాడతానని మంగ్లీ హెచ్చరించారు. తన వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీస్తూ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ఆమె కోరారు. కాగా, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ, ఆమె సోదరుడితో పాటు మరికొందరిపై న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వారి నుంచి ప్రాణహాని ఉందని ఆయన పేర్కొనడంతో పోలీసులు ఇప్పటికే బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొడుతూ మంగ్లీ ఎదురుదాడికి దిగడంతో ఈ వివాదం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



# రెట్రో లుక్‌లో కయాదు లోహర్ అదుర్స్!

## 'ది ప్యారడైజ్' నుంచి హీరోయిన్ ఫస్ట్ లుక్..

నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'. ఈ సినిమా నుంచి చిత్ర బృందం ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కయాదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో కయాదు సరికొత్త రెట్రో లుక్‌లో ఆకట్టుకుంటున్నారు.
'దసరా' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది ప్యారడైజ్' పై ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలకు తగ్గట్టే మేకర్స్ సినిమాను ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా విడుదలైన హీరోయిన్ ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రానికి తమిళ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటం మరో ప్రధాన ఆకర్షణ. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది.



# స్టార్ హీరోకి జోడీగా సాహో బ్యూటీ!

బాలీవుడ్‌లో విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో విక్కీ కౌశల్. ప్రస్తుతం ఆయన అమర్ అశ్వత్థామ వంటి పౌరాణిక - చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే -మహావతార్- అనే భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నారు. ఈ సినిమాలో విక్కీ కౌశల్ సరసన నటించేందుకు శ్రద్ధా కపూర్‌తో చిత్ర బృందం సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ప్రచారంతో అభిమానుల్లో సరికొత్త కాంబినేషన్ పై ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకూ విక్కీ కౌశల్ - శ్రద్ధా కపూర్ ఇంతవరకు వెండితెరపై కలిసి నటించలేదు. ఇద్దరూ తమదైన శైలిలో నటనను పండించగల ప్రతిభావంతులు. -సాహో- చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన శ్రద్ధ గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేయడంలో దిట్ట. విక్కీ కౌశల్ పీరియాడిక్ లుక్స్‌లో పరకాయ ప్రవేశం చేస్తారనే పేరుంది. ఈ నేపథ్యంలో ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ కెమిస్ట్రీ వెండితెరపై అద్భుతమైన మ్యాజిక్‌ను క్రియేట్ చేయడానికి అవకాశం ఉంది. -మహావతార్- చిత్రం భారీ బడ్జెట్‌తో, ఉన్నత సాంకేతిక విలువలతో రూపొందుతోంది. ఇదొక చారిత్రక నేపథ్యం ఉన్న కథ కావడంతో పాత్రల ఎంపిక విషయంలో దర్శకుడు చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.
శ్రద్ధా కపూర్ తనదైన రాజసంతో ఈ చిత్రంలోని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందని భావించి ఆమెను సంప్ర దించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రాథమిక చర్చలు ముగిశాయని త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల సమాచారం. సాధారణంగా పెద్ద సినిమాల్లో కొత్త కాంబినేషన్లు ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రొటీన్ జంటల కంటే ఎప్పుడూ చూడని నటీనటులు కలిసి నటిస్తే ఆ సినిమాకు వచ్చే క్రేజ్ వేరుగా ఉంటుంది. విక్కీ కౌశల్ సీరియస్ పర్ఫార్మెన్స్‌కు శ్రద్ధా కపూర్ చరిష్మా తోడైతే అది సినిమాకు విజువల్ పరంగా, మార్కెట్ పరంగా ప్లస్ అవుతుంది. ఈ ప్రాజెక్ట్ ఖరారైతే ఏడాది బాలీవుడ్ నుండి రాబోయే క్రేజీ చిత్రాలలో ఇదొకటిగా నిలుస్తుంది.



# జయప్రద వారసుడి సినీ అరంగేట్రం


## : వెండితెరకు పరిచయం కానున్న సామ్రాట్

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న సీనియర్ నటి జయప్రద వారసుడు (సోదరుడి కుమారుడు) సామ్రాట్ ఇప్పుడు వెండితెరకు పరిచయం కాబోతున్నాడు. గత కొంతకాలంగా సామ్రాట్ హీరోగా ఎంట్రీ ఇస్తారంటూ సాగుతున్న ప్రచారానికి ఇప్పుడు గ్రీన్ సిగ్నల్ లభించింది. సామ్రాట్‌ను టాలీవుడ్‌కు గ్రాండ్‌గా పరిచయం చేసేందుకు ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ సిద్ధమైంది. భారీ బడ్జెట్‌తో కూడిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టడానికి ముందు సామ్రాట్ నటన, డ్యాన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లలో ప్రత్యేక శిక్షణ పొంది అన్ని విధాలా సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు పాన్-ఇండియా గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో జయప్రద స్వయంగా రంగంలోకి దిగారు. సామ్రాట్ సరసన నటించేందుకు టాలీవుడ్‌లోని ఒక టాప్ హీరోయిన్ అయితేనే బాగుంటుందని ఆమె భావిస్తుండటంతో, ప్రస్తుతం చిత్ర యూనిట్ ఒక క్రేజీ హీరోయిన్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పరిశ్రమలోని ఇద్దరు ముగ్గురు అగ్ర తారలతో ప్రాథమిక చర్చలు జరిగినట్లు ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం. కథా చర్చల నుంచి సాంకేతిక నిపుణుల ఎంపిక వరకు ప్రతి విషయంలోనూ జయప్రద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. త్వరలోనే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. జయప్రద వారసుడిగా సామ్రాట్ వెండితెరపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతారో చూడాలని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# ఓటీటీలోకి 'ఉస్తాద్ భగత్ సింగ్'... స్ట్రీమింగ్ తేదీ ఖరారు

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మాస్ డైరెక్టర్ హరీశ్ శంకర్ కలయికలో రూపొందిన భారీ చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కావడంతో విడుదల సమయంలో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. కానీ, పవన్ కల్యాణ్ మార్క్ మేనరిజమ్స్, యాక్షన్ సీక్వెన్స్ అభిమానులను అలరించాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటించగా... దేవి శ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించారు. ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. ఏప్రిల్ 16 నుంచి 'ఉస్తాద్ భగత్ సింగ్' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఏకకాలంలో స్ట్రీమింగ్ కానుండటం విశేషం. థియేటర్లలో ఈ సినిమాను వీక్షించే అవకాశం కోల్పోయిన పవన్ అభిమానులు, ఇప్పుడు పాన్-ఇండియా స్థాయిలో తమకు నచ్చిన భాషలో ఓటీటీలో చూసే వెసులుబాటు లభించింది. వెండితెరపై ఫలితం ఎలా ఉన్నా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో మాత్రం ఉస్తాద్ తన జోరు చూపిస్తాడని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# చెన్నైలో రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు

తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర నటుల ఇళ్లలో బాంబులు పెట్టినట్లు వచ్చిన సందేశం చెన్నై నగరాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి ఈరోజు అందిన ఒక బెదిరింపు ఈమెయిల్ పోలీసు యంత్రాంగానికి ముచ్చెమటలు పట్టించింది. పోయెస్ గార్డెన్‌లోని సూపర్ స్టార్ రజనీకాంత్ నివాసం, అల్వార్‌పేటలో ఉన్న హీరో ధనుష్ ఇళ్లలో బాంబులు అమర్చామని, అవి ఏ క్షణమైనా పేలవచ్చని ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. ఈ సమాచారం బయటకు రావడంతో ఒక్కసారిగా తమిళనాట అభిమానుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు వెంటనే బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి రంగంలోకి దిగారు. ఇద్దరు నటుల నివాసాల వద్దకు చేరుకున్న భద్రతా దళాలు సుమారు గంటన్నర పాటు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించాయి. ఇంటి లోపల, గార్డెన్ ప్రాంతం, పరిసరాల్లో అణువణువూ గాలించినా ఎక్కడా ఎటువంటి పేలుడు పదార్థాలు కానీ, అనుమానాస్పద వస్తువులు కానీ లభించలేదు. చివరకు అది ఒక 'ఫేక్ మెయిల్' అని అధికారులు నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే ఎవరో ఆకతాయిలు ఈ పనికి ఒడిగట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com